(PRGI) NO APTEL : 2023/89019

# ఇన్నర్ వ్యూ

తెలుగు దిన పత్రిక

INNER VIEW TELUGU DAILY

సంపుటి :02 | సంచిక : 127 | పేజీలు : 8 | సంపాదకులు : ములకలపల్లి రాజు (ఎం.డి. రాజు) | ప్రచురణ : అనకాపల్లి | గురువారం 29 జనవరి 2026 | వెల : 8/- రూ॥

VOLUME: 02 | ISSUE : 127 | PAGES: 8 | EDITOR: MULAKALAPALLI RAJU( M.D. RAJU) | PUBLISHED: ANAKAPALLI | THURSDAY 29 January 2026 PRICE : 8/- RS

Published From : Anakapalli, Circulated by Srikakulam, Vizianagaram, Manyam Dist, Visakhapatnam, Alluri seetaramaraju Dist

# 35 అజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం

- రాష్ట్ర రైల్వే ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- పోర్టుల నుంచి ఇతర రాష్ట్రాలకు రైలు కనెక్టివిటీపై ప్రధానంగా చర్చ
- రాయలసీమ నుంచి కోస్తాకు మెరుగైన రైలు మార్గాలపై దృష్టి
- హై స్పీడ్ రైల్ కారిడార్ల ఏర్పాటు ప్రతిపాదనపై సమావేశంలో సమీక్ష
- విజయవాడ, విశాఖ వంటి జంక్షన్లలో రద్దీ తగ్గించడంపై చర్చ
- లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి నివేదికపై కేబినెట్లో చర్చ




**అమరావతి, ఇన్నర్ వ్యూ**

రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం ముగిసింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో 35 అజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. తితిదే లడ్డూ తయారీలో ఉపయోగించే నెయ్యిలో కల్తీపై సిట్ ఇచ్చిన నివేదికపై కూడా మంత్రివర్గ భేటీలో చర్చ జరిగింది. సిట్ నివేదికపై వైకాపా చేస్తున్న దుష్ప్రచారంపై చర్చించారు. దీనిపై సిట్ నివేదిక తెప్పించాలని కేబినెట్ కోరింది. ఇప్పటికే సీబీఐ ఆధ్వర్యంలోని సిట్ ఛార్జిషీట్ వేసిన విషయాన్ని అధికారులు చెప్పారు. సిట్ నివేదిక అధికారికంగా వచ్చిన తర్వాత.. దానిపై స్పందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులకు సూచించారు.

ఆంధ్రప్రదేశ్లో రైల్వే ప్రాజెక్టుల పురోగతి, కొత్త మార్గాల ఏర్పాటుపై సీఎం చంద్రబాబు దృష్టి సారించారు. సచివాలయంలో దక్షిణ మధ్య, తూర్పు కోస్తా, దక్షిణ కోస్తా రైల్వే డివిజన్ల జనరల్ మేనేజర్లు, ఇతర ఉన్నతాధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో రైలు కనెక్టివిటీని మెరుగుపరచడం ద్వారా ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రాష్ట్రంలోని వివిధ పోర్టుల నుంచి తెలంగాణ, కర్ణాటక, ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోని హింటర్ ల్యాండ్కు సరుకు రవాణాను పెంచేందుకు అవసరమైన రైలు అనుసంధానంపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. అలాగే, రాయలసీమ ప్రాంతాల నుంచి కోస్తాంధ్రలోని వివిధ

తరువాయి 2లో..

# వికసిత్ భారత్కు 2026 పునాది సంవత్సరం

**పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం**

**ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

**ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్.. ఈ నెల 29న ఆర్థిక సర్వే ప్రవేశపెట్టనున్న నిర్మల**



**న్యూస్ డెస్క్, ఇన్నర్ వ్యూ**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈరోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఢిల్లీలోని పార్లమెంట్లో లోక్సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ నెల 29న (గురువారం) ఆర్థిక సర్వేను, ఫిబ్రవరి 1న (ఆదివారం) కేంద్ర బడ్జెట్ను ప్రవేశపెట్టనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ.. గడిచిన ఏడాది వేగవంతమైన ప్రగతి, గొప్ప సాంస్కృతిక వారసత్వానికి గుర్తుగా నిలిచిపోయిందన్నారు. 'వికసిత్ భారత్' నిర్మాణంలో 2026వ సంవత్సరం ఒక కీలకమైన పునాది సంవత్సరంగా నిలుస్తుందని

తరువాయి 2లో..

# చంద్రబాబు ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన జగన్

- రెండేళ్ల చంద్రబాబు పాలన 'జంగల్ రాజ్'లా ఉందని జగన్ విమర్శ
- మద్యం, ఇసుక మాఫియాలతో రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపణ
- టీడీపీ ఎమ్మెల్యేలు మహిళలపై అరాచకాలకు పాల్పడుతున్నా చర్యలు శూన్యమని వ్యాఖ్య
- సంక్రాంతి పండుగను జూదం, అశ్లీల నృత్యాలతో భ్రష్టు పట్టించారని విమర్శ
- మరో ఏడాదిన్నరలో పాదయాత్ర చేపట్టి ప్రభుత్వాన్ని ఎండగడతానన్న జగన్



తరువాయి 2లో..

# పిఠాపురం రైల్వే స్టేషన్ను మోడల్గా అభివృద్ధి చేయండి

**అశ్వినీ వైష్ణవ్కు ఉపముఖ్యమంత్రి వినతి**

**రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్తో చర్చిస్తున్న పవన్ కల్యాణ్**



**పిఠాపురం, ఇన్నర్ వ్యూ**

పిఠాపురం రైల్వేస్టేషన్ను మోడల్స్టేషన్గా అభివృద్ధి చేయాలని రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్కు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఇక్కడి రైల్భవన్లో ఆయన కేంద్రమంత్రిని కలిసి పిఠాపురం నియోజకవర్గానికి సంబంధించిన

తరువాయి 2లో..



# ఘోర విమాన ప్రమాదం

**అజిత్ పవార్ విమాన ప్రమాదం..**

**'రీడ్ బ్యాక్' చేయని పైలెట్**

**న్యూస్ డెస్క్, ఇన్నర్ వ్యూ**

మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం బుధవారం ఉదయం బారామతిలో ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఆయనతో పాటు మరో నలుగురు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఉదయం 8.46 గంటలకు రన్వేకు 100 అడుగుల దూరంలో విమానం ప్రమాదానికి గురైనట్లు సీసీటీవీ దృశ్యాలను బట్టి వెల్లడైంది. దానికి 12 నిమిషాల ముందు ఏడీఎస్-బీ రేడియో సిగ్నళ్లను ప్రసారం చేయడం నిలిపివేసింది. వీటి ద్వారా ఎప్పటికప్పుడు విమానం లొకేషన్, వేగం తెలుస్తుంది. ఈ ఘటన గురించిన వివరాలను వెల్లడిస్తున్న సమయంలో పౌర విమానయానశాఖ

తరువాయి 2లో..

# నేనూ ప్రవాస భారతీయుడినే..

**నాకూ ఓసీఐ కార్డుంది..**

**ఐరోపా కౌన్సిల్ అధ్యక్షుడు కోస్టా వెల్లడి**



తరువాయి 2లో..

# అజిత్ పవార్ విమాన ప్రమాదానికి కారణమదే

**రామ్మోహన్ నాయుడు**



**న్యూస్ డెస్క్, ఇన్నర్ వ్యూ**

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం ప్రమాదానికి గురైన ఘటనపై పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. ప్రాథమిక సమాచారం మేరకు.. ప్రమాద సమయంలో బారామతి ఎయిర్పోర్టులో విజిబులిటీ చాలా తక్కువగా ఉన్నట్లు తేలిందన్నారు. రన్వే కనిపిస్తుందా? లేదా అని పైలట్లను బారామతి ఏటీసీ అధికారులు అడిగారని,

తరువాయి 2లో..

# ఏపీకి రానున్న రాహుల్ గాంధీ...

## షర్మిల ఆహ్వానానికి గ్రీన్ సిగ్నల్

**ఢిల్లీలో రాహుల్ గాంధీతో సమావేశమైన ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల**

**ఉపాధి హామీ పరిరక్షణ ఉద్యమంలో పాల్గొనాలని రాహుల్కు ఆహ్వానం**

**షర్మిల విజ్ఞప్తికి సానుకూల స్పందన... ఏపీకి వస్తానని రాహుల్ హామీ**

**వైఎస్సార్ పథకాన్ని ప్రారంభించిన బండ్లపల్లి నుంచే ఉద్యమం ప్రారంభం**

**న్యూస్ డెస్క్, ఇన్నర్ వ్యూ**

ఏపీ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేత, లోక్సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న ఉద్యమంలో పాల్గొనాలని ఆమె చేసిన ఆహ్వానానికి రాహుల్ గాంధీ సానుకూలంగా

తరువాయి 2లో..



# వెలిగొండపై జగన్‌ది అతిపెద్ద మోసం..

**ఆధారాలతో సహా బయటపెట్టిన మంత్రి నిమ్మల**

**అమరావతి, ఇన్నర్ వ్యూ**

గత వైసీపీ ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టు విషయంలో ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజలను ఘోరంగా మోసం చేసిందని, పనులు పూర్తికాకుండానే ఎన్నికల ముందు హడావుడిగా ప్రారంభించి 'క్రెడిట్ చోరీ'కి పాల్పడిందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో

తరువాయి 2లో..



## ఎడిటోరియల్

# సాంకేతిక పాలన.. సక్సెస్ అయ్యేనా..?

ఏపీ సీఎం చంద్రబాబు మరోసారి సాంకేతిక పాలన వైపు అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే వాట్సాప్ గవర్నెన్స్ అంటూ.. గత ఏడాది కిందటే సాంకేతిక పాలనను ప్రజలకు చేరువ చేశారు. ప్రస్తుతం 800 రకాల సేవలను వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్నామని చెబుతున్నారు. కానీ.. ఇది ఎంత వరకు ప్రజలకు చేరువ అయింది? ఎంత మంది వాట్సాప్ గవర్నెన్స్ను వినియోగించుకుంటున్నారన్నది ప్రశ్నగా మారిం ది. దీంతో సాంకేతిక పాలన ముందుకు సాగుతుందా? అనేది చర్చనీయాంశం అయింది. రాష్ట్రంలో 5 కోట్ల మంది ప్రజలు ఉన్నారని అనుకుంటే.., వీరిలో 2.3 కోట్ల మందికి మాత్రమే ఫోన్లు ఉన్నా యి. వీటిలోనూ 1.6 కోట్ల మంది మాత్రమే స్మార్ట్ ఫోన్లు వినియోగిస్తున్నారు. మిగిలిన వారు ఇప్పటికీ బటన్ ఫోన్లే వినియోగిస్తున్నారు. అదేసమయంలో స్మార్ట్ ఫోన్లు వినియోగిస్తున్న వారిలోనూ కోటి మంది లోపే.. అన్ని ఫీచర్లను వినియోగిస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వం ప్రతిపాదించిన వాట్సాప్ గవర్నెన్స్ ప్రజలకు సమర్థవంతంగా చేరువ కాలేదన్నది తెలుస్తోంది. ఈ కారణంగానే ఇప్పటికీ ఆఫీసులు.. పార్టీ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరుగుతున్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాదర్బార్లకు ప్రజలు పోటెత్తుతున్నారు. వేలాదిగా ఫిర్యాదులు అందుతున్నాయి. అవన్నీ.. వాట్సాప్ గవర్నెన్స్లో ఉన్నవే అయినా.. ప్రజలకు చేరువ కావడం లేదన్న విషయం స్పష్టంగా తెలుస్తోంది. అయినప్పటికీ.. ఇప్పుడు మరింతగా సాంకేతిక పాలనను ప్రజలకు చేరువ చేయాలని చంద్రబాబు తలపిస్తున్నారు. తాజాగా అధికారులకు ఇదే దిశానిర్దేశం చేశారు. సాంకేతిక పాలనను మరింత చేరువ చేయాలని ఆయన సూచించారు. ప్రజలకు-ప్రభుత్వానికి మధ్య పేపర్ లెస్ పాలన సాగాలని కోరుతున్నా నన్నారు. కానీ, దీనివ ల్ల గ్రామీణ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ఎంత మందికి మేలు జరుగుతోందన్న విషయాన్ని మాత్రం ఆయన విస్మరించారు. ప్రస్తుతం.. రాష్ట్రంలో జరుగుతున్న వాట్సాప్ గవర్నెన్సై ప్రచారానికి ఉన్నంత ప్రాధాన్యం పాలన పరంగా ప్రజలకు దానిని చేస్తేనే ప్రయోజనం చేకూ రుతుందని అంటున్నారు పరిశీలకులు.

# 35 అజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం

ప్రాంతాలకు కనెక్టివిటీని మెరుగుపరిచే అంశాలపైనా సమీక్షించారు. విశాఖపట్నం, విజయవాడ, గుంతకల్, గుంటూరు, రేణిగుంట వంటి ప్రధాన జంక్షన్లలో రైళ్ల రద్దీని తగ్గించే మార్గాలపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. విజయవాడ బైపాస్, భద్రాచలం రోడ్-కొవ్వూరు వంటి కొత్త రైల్వే లైన్ల ప్రతిపాదనల పురోగతిని కూడా సీఎం సమీక్షించారు. గిరిజన ప్రాంతాలకు రైలు సౌకర్యాన్ని విస్తరించడంపై ప్రత్యేకంగా చర్చించారు. హైదరాబాద్-చెన్నై, చెన్నై-బెంగళూరు, హైదరాబాద్-బెంగళూరు మార్గాలను హై స్పీడ్ రైల్వే కారిడార్లుగా అభివృద్ధి చేసే ప్రణాళికలపైనా ఈ సమావేశంలో చర్చించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి రైల్వే నెట్వర్క్ విస్తరణ కీలకమని ఈ సందర్భంగా చంద్రబాబు అభిప్రాయపడినట్లు తెలుస్తోంది.

**కేబినెట్ భేటీలో కీలకాంశాలు..**

పిడుగురాళ్ల వైద్యకళాశాలను పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేసే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్

ఎస్వీ వర్సిటీ పరిధిలోని 33 ఎకరాల భూమిని వ్యవసాయ మార్కెట్ కమిటీకి బదిలీపై చర్చ

పలమనేరులో లైవ్స్టాక్ రీసెర్చ్ స్టేషన్ ఏర్పాటుకు భూ బదిలీ ప్రతిపాదనకు ఆమోదం

అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం ఇచ్చేందుకు ఆమోదం. డిగ్రీ తర్వాత గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనకు ఆమోదం

ఏపీ టిడ్కోకు హడ్కో నుంచి రూ.4,451 కోట్ల ప్రభుత్వ రుణ గ్యారెంటీకి ఆమోదం

అమరావతి పరిధిలోని వీధిపోటు భూములు పొందిన రైతులకు ప్రత్యామ్నాయ ప్లాట్లకు ఆమోదం

అమరావతి పరిధిలో భూములు లేని పేదలకు, అనాథ పిల్లలకు పింఛన్ల మంజూరుకు ఆమోదం

తితిదే పరిధిలో పలు పోస్టుల అప్గ్రేడ్కు, పలు సంస్థలకు భూకేటాయింపులకు ఆమోదం

అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్స్టార్ రిసార్ట్, కన్వెన్షన్ సెంటర్, థీమ్ పార్కు ఏర్పాటుకు భూకేటాయింపులకు ఆమోదం

పలు జలవనరుల ప్రాజెక్టులకు ఆర్థిక అనుమతులకు ఆమోదం

ఇంధనశాఖలో పలు పరిపాలన అనుమతులకు ఆమోదం

తిరుపతి, విశాఖపట్నం శిల్పారామం ప్రాజెక్టుల కోసం వీ/ం గార్డెన్సిటీ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్కు జారీ చేసిన రద్దు చేసి, కొత్తగా ఆహ్వానించాలని మంత్రివర్గ నిర్ణయం.

పీపీపీ విధానంలో గుంటూరు శిల్పారామంలో సాంస్కృతిక కేంద్రం, వినోద జోన్ అభివృద్ధికి ఆమోదం.

# ఘోర విమాన ప్రమాదం

మంత్రి రామ్మోహన్ నాయుడు 'రీడ్బ్యాక్' అనే పదం వాడారు. ల్యాండింగ్ క్లియరెన్స్ సమయంలో పైలట్లు రీడ్బ్యాక్ చేస్తుంటారు.

'రీడ్ బ్యాక్' అనేది ఒక ప్రొటోకాల్.. అందులో సందేశం ఏమీ ఉండదు. అయితే ల్యాండింగ్కు సంబంధించి అధికారిక అనుమతిని పొందే సమయంలో దీనిని వాడతారు. రీడ్బ్యాక్ అంటే ఒక సందేశాన్ని మళ్లీ చదవడమే. అంటే ఎయిర్క్రాఫ్ట్ సిబ్బంది, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) మధ్య సమన్వయ లోపం లేదని ఇది నిర్ధారిస్తుంది. ల్యాండింగ్ అవుతున్నప్పుడు ఈ రీడ్బ్యాక్ చాలా కీలకం. ఏ రన్వేను ఉపయోగించాలి.. వాతావరణం ఎలా ఉంది.. విమానం వేగం, ఎత్తు మార్చుకున్నప్పుడు.. విమానం ల్యాండ్ అయ్యే ప్రాంతంలో ట్రాఫిక్ ఎలా ఉందనే విషయాలపై పైలట్, ఏటీసీ మధ్య కమ్యూనికేషన్కు ఇది ఉపయోగపడుతుంది.

అయితే తాజా ఘటనలో లియర్జెట్ పైలట్ శాంభవి పాఠక్.. ఈ రీడ్బ్యాక్ ఇవ్వలేదు. రన్వే కనిపిస్తుందా? లేదా అని పైలట్లను బారామతి ఏటీసీ అధికారులు అడిగారని, కనిపించడం లేదనే సమాధానం వచ్చిందన్నారు. దాంతో విమానం గాల్లో కొంతసేపు చక్కర్లు కొట్టినట్లు కేంద్ర మంత్రి వివరించారు. రెండోసారి ల్యాండింగ్కు ప్రయత్నించే సమయంలో రన్వే కనిపిస్తుందా? అని ఏటీసీ అడిగినప్పుడు పైలట్లు సానుకూలంగా స్పందించారని తెలిసిందన్నారు. దీంతో ల్యాండింగ్ కోసం ఏటీసీ క్లియరెన్స్ ఇచ్చిందని.. ఆ వెంటనే విమానం కూలిపోయిందన్నారు. శాంభవి.. న్యూజిలాండ్ ఇంటర్నేషనల్ కమర్షియల్ పైలట్ అకాడమీలో కమర్షియల్ పైలట్ శిక్షణ తీసుకుని లైసెన్స్ పొందారు. ఆ తర్వాత భారత్కు వచ్చి డీజీసీఏ నుంచి కమర్షియల్ పైలట్ లైసెన్స్తో పాటు ఫ్రోజెన్ ఎయిర్లైన్ ట్రాన్స్పోర్ట్ పైలట్ లైసెన్స్ కూడా పొందారు. కొత్త పైలట్లకు శిక్షణ ఇచ్చేలా అసిస్టెంట్ ఫ్లైట్ ఇన్స్ట్రక్టర్గానూ పనిచేశారు. 2022 ఆగస్టు నుంచి వీఎస్ఆర్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఫుల్ టైమ్ ఫస్ట్ ఆఫీసర్గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# చంద్రబాబు ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన జగన్

**అమరావతి, ఇన్నర్ వ్యూ**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భీమవరం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గడిచిన రెండేళ్ల పాలనలో రాష్ట్రంలో 'జంగల్ రాజ్' నడుస్తోందని, 'దోచుకో, పంచుకో, తినుకో' అనే రీతిలో పాలన సాగుతోందని ఘాటుగా విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలన్నీ అబద్ధాలేనని తేలిపోయిందని అన్నారు. "చంద్రబాబు ప్రభుత్వం వచ్చి రెండేళ్లు కావస్తోంది. ఈ రెండేళ్లలో రైతులు, మహిళలు, యువత సహా ఏ ఒక్క వర్గానికైనా మంచి జరిగిందా? మా ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలన్నీ రద్దు చేశారు. మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్గా భావించి ప్రతి హామీని నెరవేర్చిన పాలన మాది. కానీ ఇప్పుడు హామీలను మోసపూరితంగా గాలికొదిలేశారు. ఎన్నికలప్పుడు బాండ్లు పంచిపెట్టి ప్రజలను దగా చేశారు. ఇలాంటి మోసాలు చేసే వారిపై 420 కేసులు పెడతారు. కానీ చంద్రబాబు, ఆయన కూటమి నేతలు మాత్రం బయట తిరుగుతున్నారు," అని జగన్ విమర్శించారు. రాష్ట్రంలో విచ్చలవిడి అవినీతి రాజ్యమేలుతోందని జగన్ ఆరోపించారు. "మద్యం వ్యాపారం మొత్తం మాఫియా చేతుల్లోకి వెళ్లింది. ప్రైవేట్ షాపులన్నీ వాళ్ల మనుషులకే ఇచ్చారు. గ్రామాల్లో బెల్ట్ షాపులను వేలం పెట్టి మరీ అమ్ముకుంటున్నారు. ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరకు అమ్ముతూ, పర్మిట్ రూమ్లు నడుపుతూ, కల్తీ మద్యం అమ్ముతూ ప్రజల రక్తం తాగుతున్నారు. ఇసుక మా హయాంలో ప్రభుత్వానికి ఏటా రూ.750 కోట్లు ఆదాయం తెచ్చిపెడితే, ఇప్పుడు ఫ్రీ అని చెప్పి అక్రమంగా తవ్వేస్తూ రెట్టింపు ధరకు అమ్ముతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు," అని జగన్ ఆరోపించారు. సంక్రాంతి పండుగను జూదం, అశ్లీల నృత్యాలతో భ్రష్టు పట్టించారని, ఇది జంగల్ రాజ్ కాకపోతే మరేమిటని ఆయన ప్రశ్నించారు. "రోడ్లపై రికార్డింగ్ డ్యాన్సులు, మొబైల్ వ్యాన్లలో మద్యం అమ్మకాలు జరిపారు. ఈ అరాచకాల కోసం నియోజకవర్గాల్లో వేలం పాటలు నిర్వహించారు. 'ఊపేయ్, కుదిపేయ్' అంటూ యూనిఫామ్లో ఉన్న డీఎస్పీనే ప్రోత్సహించడం సిగ్గుచేటు," అని మండిపడ్డారు.

టీడీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు మహిళలపై అరాచకాలకు పాల్పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని జగన్ ఆరోపించారు. "కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఒక ప్రభుత్వ ఉద్యోగినిని రేప్ చేస్తే, ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ వేధింపులతో ఒక ప్రిన్సిపాల్ ఆత్మహత్యాయత్నం చేస్తే చర్యలు లేవు. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, మంత్రి సంధ్యారాణి పీఏ, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నజీర్లపై తీవ్ర ఆరోపణలు వచ్చినా పట్టించుకోలేదు. స్వయంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ అశ్లీల నృత్యాలు చేస్తూ చిందులేస్తున్నారు. చంద్రబాబు, ఆయన కుమారుడే వీరందరినీ ప్రోత్సహిస్తున్నారు," అని జగన్ ఆరోపించారు. ఇంకో ఏడాదిన్నరలో తన పాదయాత్ర ప్రారంభమవుతుందని, సుమారు 150కి పైగా నియోజకవర్గాల్లో పర్యటించి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతానని జగన్ ప్రకటించారు. "కళ్లు తెరిచి మూసేలోగా మూడేళ్లు గడిచిపోతాయి. నా పాదయాత్ర మొదలైతే ప్రజల్లోనే ఉంటాను. చంద్రబాబు ప్రభుత్వ అన్యాయాలను ప్రతి ఇంట్లోనూ చర్చ జరిగేలా చేయాలి. కార్యకర్తలు సంఘటితంగా ఉండి, అనుబంధ విభాగాలను బలోపేతం చేయాలి. జగన్ 2.0లో కార్యకర్తలకే ప్రథమ స్థానం ఉంటుంది," అని ఆయన భరోసా ఇచ్చారు.

# చిన్నారులను సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంచాల్సిందే

పరిగణనలోకి తీసుకుని మార్గదర్శకాలు రూపొందించాలని సూచించారు. మంత్రి మనోహర్ మాట్లాడుతూ... మలేసియాలో మై డిజిటల్ ఐడీ, పాస్పోర్ట్ వివరాలతో ఈ-కేవైసీ అనుసంధానం ద్వారా 16 సంవత్సరాల పైబడిన వారికి మాత్రమే సోషల్ మీడియా యాక్సెస్ ఉందని తెలిపారు. చిన్నారులను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలన్న విషయమై మంత్రుల బృంద సమావేశంలో ఏకాభిప్రాయం వ్యక్తమైంది. అయితే ఎంత వయోపరిమితి విధించాలనే విషయమై వివిధ దేశాల్లో చట్టాలను పరిశీలించాలని మంత్రుల బృందం అధికారులకు సూచించింది.

**కులం, మతం, ప్రాంతం అంటూ విద్వేషం చిమ్మితే కఠిన చర్యలు**

సామాజిక మాధ్యమాల్లో ఫేక్ వార్తలు పోస్టు చేసే వారితో పాటు కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే హ్యాబిచ్యువల్ అఫెండర్లను కట్టడి చేసేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. దీనిపై చర్చించేందుకు గూగుల్, మెటా, ఎక్స్ వంటి సామాజిక మాధ్యమ ప్లాట్ఫాం కంప్లయన్స్ ఆఫీసర్లను కూడా వచ్చే సమావేశానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసేవారిపై చర్యలు తీసుకునేందుకు సెక్షన్-46 ఐటీ యాక్ట్ ప్రకారం రాష్ట్రస్థాయి ఎడ్జుడికేటింగ్ ఆఫీసర్ నియామకంపై నోటిఫికేషన్ విడుదల చేయాలని సమావేశంలో నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వ అధీనంలోని సహయోగ్ పోర్టల్ ద్వారా కొన్ని కేసుల విషయంలో చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# పిఠాపురం రైల్వే స్టేషన్ను మోడల్గా అభివృద్ధి చేయండి

ఆర్ఓబీతో పాటు పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. 'పిఠాపురం ఆధ్యాత్మికంగా ముఖ్య పట్టణం అయినందున అక్కడి రైల్వేస్టేషన్ను అమృత్ పథకం కింద చేర్చి మోడల్ రైల్వేస్టేషన్గా అభివృద్ధి చేయండి. అష్టాదశ శక్తిపీఠం, శ్రీపాద శ్రీవల్లభస్వామి కొలువైన క్షేత్రం పిఠాపురంలో ఉన్నందున సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం మౌలిక వసతులు కల్పించండి. సేతు బంధన్ పథకం కింద ఇప్పటికే మంజూరు చేసిన రోడ్డు ఓవర్ బ్రిడ్జిని పీఎం గతిశక్తి పథకం పరిధిలోకి తీసుకురావాలి. ఇది 2030 జాతీయ రైలు ప్రణాళికకు అనుగుణంగా లెవెల్ క్రాసింగ్లు తొలగించేందుకు, ట్రాఫిక్ నియంత్రణకు సహకరిస్తుంది' అని పవన్ కల్యాణ్ కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వీటితోపాటు రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న పలు రైల్వే ప్రాజెక్టుల గురించి రైల్వేమంత్రితో చర్చించారు.

**రైల్వేమంత్రి సానుకూలంగా స్పందించారు: పవన్**

తాను చేసిన విజ్ఞప్తులన్నింటికీ రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్ సానుకూలంగా స్పందించినట్లు పవన్ కల్యాణ్ ఎక్స్లో పేర్కొన్నారు. తమ మధ్య అన్ని అంశాలపై సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయని చెప్పారు. తన ప్రతిపాదనలన్నింటిపైనా ఆయన సానుకూలంగా స్పందించి, అన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. కాకినాడ జిల్లాతోపాటు ఏపీ వ్యాప్తంగా రైల్వే అభివృద్ధికి ప్రోత్సాహకరమైన మద్దతు పలికినందుకు అశ్వినీవైష్ణవ్కు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు.

## మొదటి పేజీ తరువాయి

# నేనూ ప్రవాస భారతీయుడినే..

**న్యూస్ డెస్క్, ఇన్నర్ వ్యూ**

తాను ప్రవాస భారతీయుడనేనని, తనకు ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా (ఓసీఐ) కార్డుందని ఐరోపా కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా తెలిపారు. తన మూలాలు గోవాలో ఉండటం తనకు గర్వకారణమని వ్యాఖ్యానించారు. తన తండ్రి కుటుంబం ఐరోపాకు వలస వెళ్లిందని వెల్లడించారు. ప్రధాని మోదీ, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులాతో కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన తన ఓసీఐ కార్డును విలేకరులకు చూపించారు. విదేశీ పాస్పోర్టులున్న ప్రవాస భారతీయులకు ఓసీఐ కార్డులను కేంద్ర ప్రభుత్వం జారీ చేస్తుంటుంది. దాంతో వారు జీవిత కాలంలో ఎప్పుడైనా, ఎన్నిసార్లైనా భారత్కు రావొచ్చు.. వెళ్లొచ్చు. ఇక్కడ స్థిరాస్థులను సమకూర్చుకోవచ్చు. కానీ వ్యవసాయ భూములను కొనడానికి వీల్లేదు. రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనడానికీ అవకాశముండదు. ఎన్నో శతాబ్దాలపాటు పోర్చుగీస్ కాలనీగా ఉన్న గోవా 1961 డిసెంబరు 19వ తేదీన భారత్ వశమైంది. కోస్టా.. 1961 జులై 17వ తేదీన పోర్చుగల్లోని లిస్బన్లో జన్మించారు. గోవాను భారత్కు అప్పగించడానికి 5 నెలల ముందు ఆయన పుట్టారు.

# అజిత్ పవార్ విమాన ప్రమాదానికి కారణమదే

కనిపించడం లేదనే సమాధానం వచ్చిందన్నారు. దాంతో విమానం గాల్లో కొంతసేపు చక్కర్లు కొట్టినట్లు కేంద్ర మంత్రి వివరించారు. రెండోసారి ల్యాండింగ్కు ప్రయత్నించే సమయంలో రన్వే కనిపిస్తుందా? అని ఏటీసీ అడిగినప్పుడు పైలట్లు సానుకూలంగా స్పందించారని తెలిసిందన్నారు. దీంతో ల్యాండింగ్ కోసం ఏటీసీ క్లియరెన్స్ ఇచ్చిందని.. ఆ వెంటనే విమానం కూలిపోయిందన్నారు. ఈ ఘటనపై మరింత సమాచారం కోసం చూస్తున్నామని, దీనిపై పారదర్శకంగా పూర్తిస్థాయి దర్యాప్తు చేపడతామన్నారు. ఇందుకోసం ఇప్పటికే డీజీసీఏ, ఏఏఐబీ (ఎయిర్క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో) బృందాలు పుణె చేరుకున్నాయని కేంద్ర మంత్రి వెల్లడించారు. అంతకుముందు ఇదే అంశంపై డీజీసీఏ వర్గాలు స్పందిస్తూ.. ల్యాండింగ్ సమయంలో రన్వేను గుర్తించడంలో పైలట్లకు ఇబ్బందులు ఎదురైనట్లు పేర్కొన్నాయి. పైలట్ల నుంచి ఆపదలో ఉన్నామని తెలియజేసే మేడే కాల్స్ రాలేదని వెల్లడించినట్లు సమాచారం.

# ఏపీకి రానున్న రాహుల్ గాంధీ...

స్పందించారు. ఏపీ పర్యటనకు వస్తానని, పార్టీ పోరాటంలో భాగస్వామ్యం అవుతానని ఆయన హామీ ఇచ్చినట్టు షర్మిల తెలిపారు. మంగళవారం ఢిల్లీలోని 10 జనపథ్లో ఉన్న రాహుల్ గాంధీ నివాసంలో ఈ సమావేశం జరిగింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ ఉద్యమంలో పాల్గొనాల్సిందిగా షర్మిల రాహుల్ను కోరారు. ఇందుకు రాహుల్ అంగీకరించారని, త్వరలోనే ఏపీకి వస్తానని మాట ఇచ్చారని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వచ్చే నెల 2వ తేదీతో ఉపాధి హామీ పథకం ప్రారంభమై 20 ఏళ్లు పూర్తికానుంది. ఈ నేపథ్యంలో, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన అనంతపురం జిల్లా బండ్లపల్లి గ్రామం నుంచే ఈ ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్టు షర్మిల వివరించారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణను సిద్ధం చేస్తున్నామని ఆమె వెల్లడించారు.

# వికసిత్ భారత్కు 2026 పునాది సంవత్సరం

ఆమె అభివర్ణించారు. గత దశాబ్ద కాలంలో భారత్ అన్ని ప్రధాన రంగాలలో తన పునాదులను పటిష్ఠం చేసుకుందని, భవిష్యత్ వృద్ధికి బలమైన మార్గాన్ని నిర్మించుకుందని పేర్కొన్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన 'వందేమాతరం' గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న వేడుకలను ఆమె గుర్తుచేశారు. శ్రీ గురు తేజ్ బహదూర్ జీ 350వ షహీదీ దివస్, బిర్సా ముండా, సర్దార్ వల్లభ్భాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను ప్రస్తావించారు. దేశం తన పూర్వీకుల సేవలను గౌరవించుకున్నప్పుడు, యువతరంలో స్ఫూర్తి రగులుతుందని, అది అభివృద్ధి చెందిన భారత్ దిశగా దేశ ప్రయాణాన్ని వేగవంతం చేస్తుందని రాష్ట్రపతి తెలిపారు. కాగా, సమావేశాలకు ముందు మంగళవారం రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సహకరిస్తామని నేతలు హామీ ఇచ్చారు. ఓట్ల దొంగతనం ఆరోపణలు, ఓటర్ల జాబితా సవరణ, ధాన్యం సేకరణ, ఉపాధి హామీ పథకం వంటి ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తామని కాంగ్రెస్ పార్టీ ఈ సమావేశంలో తెలిపింది.

# రామకృష్ణకు కృతజ్ఞతలు తెలుపుకున్న రేషన్ డీలర్లు



**అనకాపల్లి, ఇన్నర్ వ్యూ జనవరి 28**

పట్టణంలో గత నాలుగు నెలలుగా రేషన్ కమిషన్ రాక ఇబ్బంది పడుతున్న రేషన్ షాప్ డీలర్లు. తమ ఇబ్బందులును అనకాపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ దృష్టికి తీసుకుని వెళ్ళగా వారు తక్షణమే స్పందించి,సంబంధిత అధికారులతో మాట్లాడి ఒక నెల కమిషన్,డీలర్ల బ్యాంకు ఖాతాల్లో పడినట్లు ఏర్పాటు చేసినందుకు శాసనసభ్యులు కొణతాల రామకృష్ణకి అనకాపల్లి రేషన్ షాప్ డీలర్ల అసోసియేషన్ అందరూ ప్రత్యేక కృతజ్ఞతను తెలియజేశారు.

# వెన్నెలపాలెంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం





**పరవాడ ఇన్నర్ వ్యూ జనవరి 28**

పరవాడ మండలం వాడచీపురుపల్లి పశువైద్యశాల పరిధిలోని వెన్నెలపాలెం గ్రామంలో నేడు 28/01/2026 న ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఆవులు, గేదెల్లో పునరావృత గర్భధారణ సమస్యలు, పొదుగువాపు వంటి వ్యాధులను పరీక్షించి చికిత్స అందించారు. అలాగే ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు మరియు కోళ్లకు డీవార్మింగ్ మందులు ఇచ్చారు.రైతులకు పశు సంవర్ధక శాఖ పథకాలపై అవగాహన కల్పించారు. సబ్సిడీ పై పశు బీమా, పశు దాణా పై రైతులు ఆసక్తి వ్యక్తం చేశారు. ఈ శిబిరాన్ని డా. సురేష్ కుమార్ పోతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, అసిస్టెంట్ డైరెక్టర్ డా. రామకృష్ణ కీర్తి పర్యవేక్షించారు. 1962 మొబైల్ వెటర్నరీ అంబులెన్స్ సిబ్బంది డాక్టర్ కైరునిషా , నందిని కిరణ్ మరియు పశు సంవర్ధక సహాయకులు పద్మ, భాస్కర్ గ్రామ నాయకులు వెన్నెల సన్యాసిరావు , వెన్నెల నరసింహారావు బొజ్జన్కి నాయుడు, పాడిరైతులు గొర్రెల పెంపకందారులు పాల్గొన్నారు.

# భయాంజనేయ స్వామి 19వ ఆలయ వార్షికోత్సవం

**ఆనందపురం, ఇన్నర్ వ్యూ జనవరి 28**

ఆనందపురం మండలం లోడగలవానిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి 19 వార్షికోత్సవ ఉత్సవాలు నిర్వహించబడతాయని ఆలయ ధర్మకర్త బమ్మిడి ఉమా సూర్యనారాయణ తెలిపారు. అందులో భాగంగా బుధవారం ఉదయం నుంచి సుప్రభాత సేవ, గణపతి పూజ, శిరిడి సాయి సహిత అభయాంజనేయ స్వామి పంచామృత అభిషేకాలు, హటరీమాలు, తప్పిడి గుళ్ళు, మొదలగు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆలయం వద్ద సుమారు 5 వేలు మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్న సందర్భంగా భక్తులందరూ విచ్చేసి స్వామి వారి ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తెలిపారు.



# భవిష్యత్తు అంతా డిజిటల్ మీడియాది ప్రొఫెసర్ బాబీ వర్ధన్





**విశాఖపట్నం, ఇన్నర్ వ్యూ జనవరి 28**

ఇప్పుడు ప్రపంచమంతా డిజిటల్ మీడియా చుట్టూ తిరుగుతోందని ప్రపంచ భవిష్యత్తు డిజిటల్ మీడియా పై ఆధారపడి ఉందని ఆంధ్ర యూనివర్సిటీ జర్నలిజ విభాగం పూర్వ విభాగాధిపతి ప్రొఫెసర్ బాబి వర్ధన్ అన్నారు విశాఖలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు సుదీర్ఘకాలం జర్నలిస్టులుగా ఉత్తరాంధ్ర జర్నలిస్టులు పనిచేశారని అందులో మానకొండ చలపతిరావు ఒకరని గుర్తు చేశారు. హెరాల్డ్ పత్రిక ఎడిటర్ గా నిజాయితీగా పనిచేసే ఆదర్శంగా నిలిచారని అన్నారు. విశాఖ స్థానికత అంటే ఈ ప్రాంతానికి మేలు చేసిన వ్యక్తులే స్థానికులు అని పేర్కొన్నారు ఉత్తరాంధ్ర అభివృద్ధికి మరింత శ్రమ పడాల్సిన అవసరం ఉందని అన్నారు కేవలం విశాఖ నగర అభివృద్ధిని ఉత్తరాంధ్ర అభివృద్ధి అని చెప్పడం సరికాదని పేర్కొన్నారు ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు ఎంఆర్ఎన్ వర్మ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర స్థితిగతులపై జర్నలిస్టుల అధ్యయనం మరింత అవసరమని పేర్కొన్నారు. యూజె ఎఫ్ తరఫున ఉత్తరాంధ్ర అంతటా పర్యటించి సమస్యలను ప్రగతిని విశిష్టతను బయట ప్రపంచానికి తీసుకువెళ్లే ప్రయత్నం చేశామని పూర్తి చేశారు ఏపీయూడబ్ల్యూజే విశాఖ జిల్లా అధ్యక్షులు కే రాము మాట్లాడుతూ అక్రిడిటేషన్ ప్రామాణికంగా జర్నలిస్టులను గుర్తించడం సరికాదని అన్నారు ఈ విషయంలో ప్రభుత్వ పెద్దలతో అవసరమైతే పోరాటానికి కూడా జర్నలిస్ట్ సంఘాలు సిద్ధంగా ఉన్నాయని గుర్తు చేశారు అర్హులైన ప్రతి వ్యక్తికి అక్రిడిడేషన్ అందేలా ఏపీయూడబ్ల్యూజే కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావులవలస రామచంద్రరావు మాట్లాడుతూ జర్నలిస్టుల నీతి నిజాయితీలు వల్లే ఇప్పుడు సమాజం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని అన్నారు అయితే దురదృష్టవశాత్తు కొందరు జర్నలిస్టులపై అవినీతి ముద్ర వేసి దాడి చేసే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు ముఖ్యంగా స్థానిక మీడియా ద్వారానే ఉత్తరాంధ్రకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే చంద్రమోహన్ కౌన్సిల్ సభ్యులు డి హరినాథ్ కలం వాసు వైజాగ్ ఎక్స్ప్రెస్ నారాయణరావు, ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు పరశురాం సీనియర్ జర్నలిస్ట్ జెవి రత్నం తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ స్థాయి సంఘంలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం

## - నగర మేయర్, స్థాయి సంఘం చైర్ పర్సన్ పీలా శ్రీనివాసరావు





**విశాఖపట్నం, ఇన్నర్ వ్యూ జనవరి 28**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘం సమావేశంలో పలు అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదం తెలిపారని నగర మేయర్, స్థాయి సంఘం చైర్ పర్సన్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్థాయి సంఘం సభ్యులు సేనాపతి వసంత, మొల్లి హేమలత, మొల్లి ముత్యాలు, గంకల కవిత, రాపర్తి త్రివేణి వరప్రసాదరావు, దాడి వెంకటేశ్వరరావు, గేదెల లావణ్య, మాదంశెట్టి చిన్న తల్లి, కొణతాల నీలిమ, సాడి పద్మా రెడ్డి లతో కలసి స్థాయి సంఘశీ సమావేశం నిర్వహించారు. ముందుగా నగర్ మేయర్ అధ్యక్షతన ఇటీవల అకాల మరణం చెందిన జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు జి.గోవిందరావు కు, భీమిలి జోన్ రెండవ వార్డ్ కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి భర్త గాడు అప్పలనాయుడు కు స్థాయి సంఘం స మౌనం పాటించి సంతాపం అర్పించింది. తదుపరి అకాల మరణం చెందిన జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు గోవిందరావు సేవలను కొనియాడుతూ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నప్పుడు ఎటువంటి ఒత్తిడులకు గురి కాకూడదని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఒక మంచి అధికారిని కోల్పోయామని స్థాయి సంఘం చైర్ పర్సన్ తో పాటు సభ్యులు, జీవీఎంసీ అధికారులు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అనంతరం స్థాయి సంఘం చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం సమావేశంలో ప్రధాన అజెండా లో 159 అంశాలు, 13 టేబుల్ అజెండా అంశాలతో పాటు మొత్తం 172 అంశాలు పొందుపరచగా, వాటిని స్థాయి సంఘం సభ్యులు క్షుణ్ణంగా చర్చించి వివిధ కారణాలు వలన 12 అంశాలు వాయిదా వేశారని, మిగిలిన మొత్తం 160 అంశాలకు ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి సుమారు రూ.29.18 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదం తెలిపారన్నారు. ప్రజా ఆరోగ్యపు విభాగానికి సంబంధించి పలువురు పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది జీతభత్యాలతో పాటు జీవీఎంసీ ఉద్యోగుల సర్వీసు కు సంబంధించిన అంశాలు, రెవెన్యూ విభాగానికి సంబంధించిన అద్దెలు మొదలైన అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారని చైర్పర్సన్ పేర్కొన్నారు. అలాగే జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది జీతాలకు సంబంధించిన ఫైళ్లను ఇకపై నిర్ణీత సమయానికి సమర్పించాలని అధికారులకు చైర్ పర్సన్ సూచించారు. ఈ సమావేశంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డా.ఈ ఎన్ వి నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి వాసుదేవ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ ఎస్. శ్రీనివాసరావు, కార్యదర్శి బి.వి.రమణ, జోనల్ కమిషనర్లు ఎం. మల్లయ్య నాయుడు, కె. శివప్రసాద్ , టి.నాగేంద్ర కుమార్ , పర్యవేక్షక ఇంజనీర్లు రాయల్ బాబు, సంపత్ కుమార్, శాంతిరాజు, శ్రీనివాస్ ఇతర ఇంజనీరింగ్ అధికారులు, డీసీపీ రామ్మోహన్, స్టాటిస్టికల్ ఆఫీసర్ ఎం వి డి ప్రసాద్, సిటీ వెటర్నరీ ఆఫీసర్, బయాలజిస్ట్, ఎ.ఎమ్.ఒ.హెచ్ లు, యు సి డి డిపిఓ లు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింహాద్రి అప్పన్న దర్శనంతో పునీతులైన గౌరవ ఉపలోకాయుక్త

## మంగళ వాయిద్యాల నడుమ ఘన స్వాగతం

## - శాస్త్రోక్తంగా స్వామివారి దర్శనం





**సింహాచలం, ఇన్నర్ వ్యూ జనవరి 28**

సింహగిరిపై కొలువై ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవం, భక్తుల కష్టాలు తీర్చే సింహాద్రి అప్పన్న శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి పవిత్ర సన్నిధిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ఉపలోకాయుక్త మరియు ఇంచార్జ్ లోకాయుక్త పి. రజని బుధవారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అధికారిక ప్రోటోకాల్ పర్యటనలో భాగంగా సింహాచలం క్షేత్రానికి విచ్చేసిన ఆమెకు ఆలయ అధికారులు, అర్చక స్వాములు ఘన స్వాగతం పలికారు. ఆలయ రాజగోపురం వద్ద దేవస్థానం సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరావు గౌరవపూర్వకంగా స్వాగతం పలికారు. నాదస్వర మంగళ వాయిద్యాల నడుమ, వేద మంత్రోచ్చారణలతో దివ్య వాతావరణం ఉట్టిపడగా, ఉపలోకాయుక్తని ఆలయ ప్రాంగణంలోకి తీసుకెళ్లారు. దర్శన క్రమంలో భాగంగా ఆలయ సంప్రదాయం ప్రకారం భక్తుల కోర్కెలు తీర్చే కప్పస్తంభాన్ని ఆమె భక్తిభావంతో ఆలింగనం చేసుకుని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం గర్భాలయంలో కొలువై ఉన్న కలియుగ దైవం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనంతో ఆత్మీయ ఆనందంతో నిండిపోయిన ఉపలోకాయుక్త స్వామివారి అనుగ్రహం రాష్ట్ర ప్రజలపై సదా ఉండాలని ప్రార్థించారు. దర్శనం అనంతరం ఆలయ మండపంలో వేద పండితులు వేదాశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా దేవస్థానం సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరావు స్వామివారి శేష వస్త్రంతో గౌరవ ఉపలోకాయుక్తను సత్కరించి, తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. ఈ సందర్భంగా ఉపలోకాయుక్త మాట్లాడుతూ సింహాచల క్షేత్ర పవిత్రత, ఆధ్యాత్మిక శోభ, స్వామివారి మహిమను కొనియాడుతూ, స్వామివారి ఆశీస్సులతో ప్రజలకు న్యాయం మరింత నిష్పక్షపాతంగా అందించేందుకు తాను కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణాధికారి కె. వెంకటేశ్వరరావు, డెప్యూటీ డైరెక్టర్ (ఇన్వెస్టిగేషన్) వై. గోవిందరావు, ఆలయ అధికారులు, అర్చక స్వాములు, ప్రోటోకాల్ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగి అవార్డు గ్రహీత అనకాపల్లి జోనల్ కమిషనర్ చక్రవర్తిని సత్కరిస్తున్న ప్రజాసంఘాల నేతలు




**అనకాపల్లి, ఇన్నర్ వ్యూ జనవరి 28**

ప్రజాస్వామ్య బద్ధంగా విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే అభినందిస్తాం. ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే నిలదీస్తాం.ఈరోజు ప్రజాసంఘాల ఐక్యవేదిక నేతలు నూకాంబిక దేవస్థానం మాజీ చైర్మన్ బొడ్డెడ అప్పారావు, ప్రజాసంఘాల ఐక్యవేదిక అనకాపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిన్నియాదవ్,అబ్దుల్ కలాం సేవాసంస్థ వ్యవస్థాపక చైర్మన్ ఆళ్ల ప్రవీణ్ కుమార్, దళిత బహుజన ఆదరణ సేవాసమితి జిల్లా అధ్యక్షులు కొల్లి చిన్న అప్పారావు,రైతు సంఘం అధ్యక్షులు ఆడారి బుచ్చి రాము,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బొబ్బిలి గోవిందరాజులు,నటభూషణ శోభన్ బాబు సేవాసమితి చైర్మన్ ముగడా అప్పారావు, అంబేద్కర్ జ్ఞానవిజ్ఞాన మందిర్ చైర్మన్ గ్యాస్ అప్పారావు,తదితరులు గ్రేటర్ విశాఖ అనకాపల్లి జోనల్ ఆఫీస్ కార్యాలయంలో అనకాపల్లి జోనల్ కమిషనర్ చక్రవర్తిని కలిసి సమావేశం అవడం జరిగింది,అనంతరం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అనకాపల్లి పట్టణం ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన వేడుకలలో విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ పట్టణ ప్రజల మన్నలను పొందుతున్న అనకాపల్లి జోనల్ కమిషనర్ చక్రవర్తినీ అనకాపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ విజయ కృష్ణన్ చేతుల మీదగా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న శుభ సందర్భంగా అభినందించి,చిరు సత్కారం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నేతలు మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే అభినందిస్తామని ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే నిలదీస్తామని అన్నారు,అనకాపల్లి జోనల్ కమిషనర్ గా చక్రవర్తిని,బాధ్యతలు స్వీకరించినప్పటినుంచి పట్టణ అభివృద్ధికి విశిష్ట కృషి చేస్తున్నారని అన్ని రాజకీయ పక్షాలను ప్రజాసంఘాలను వివిధ స్వచ్ఛంద సంస్థలను కలుపుకొని పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నారని ప్రజా సంఘాల నేతలు అన్నారు.

# శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవాలలో భాగంగా సారి ఊరేగింపు







**అనకాపల్లి, ఇన్నర్ వ్యూ జనవరి 28**

అనకాపల్లి,గవరపాలెం లో వేంచేసియున్న 140 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ గౌరీపరమేశ్వరుల మహోత్సవంలో భాగంగా బుధవారం ఆలయం వద్ద ఉత్సవకమిటీ చైర్మన్ కొణతాల సంతోష అప్పారావు నాయుడు సింధుజ దంపతులచే శ్రీ గౌరీ పరమేశ్వరుల వార్షిక కళ్యాణం ఘనంగా జరిగింది. వధూవరులుగా అలంకృతులైన శ్రీ గౌరీపరమేశ్వరుల కళ్యాణం ఉత్సవ విగ్రహాలను పురవీధుల గుండా ఊరేగించిన అనంతరం ఆలయ పురోహితులు నేతేటి సుబ్రమణ్యశర్మ ఆధ్వర్యం లో అంగరంగ వైభోగం గా కళ్యాణం జరిపించారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు జరిగిన భారీ సారె ఊరేగింపు ను జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రామ్ కి ప్రారంభించగా, తీన్మార్,బ్యాండ్,సన్నాయిమేళం,తాడుపెద్దు సేవ వంటి మేళతాళాల నేపథ్యంలో, డిజే దరువుల సందడి లో వేలాది మంది యువకులు దుర్గాదేవి గుడి నుండి ఓంకార రూపంలో శివలింగం,సార్ సమర్పించారు. అన్ని వీధుల నుంచి విచ్చేసిన రెండు వేలమంది ముత్తయిదువులు స్వామి వారికి,అమ్మవారికి కళ్యాణకానుకలుగా సమర్పించడానికి తీసుకొచ్చిన బూరెలు, అరిసెలు, గవ్వలు, సున్నిపాకులు, పూతరేకులు, జంతికలు,మురుకులు,పాలముంజలు వంటి తినుబండరాలతో పాటు పసుపు,కుంకుమ లు, విబూదిలింగం, చీరలు, కాయగూరలు,వాహనములు,ఇంటి ఫర్నిచర్ లతో సతకంపట్టు నుండి సంతబయల,చింతావారి వీధి,మెయినురోడ్డు,పార్కు జంక్షన్ మీదుగా పురవీధుల గుండా జరిగిన ఊరేగింపు లో పాల్గొన్నారు.అనంతరం అమ్మవారి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి, భక్తులకు ఆ ప్రసాదాలను పంపిణీ చేశారు.అంగరంగ వైభోగంగా జరిగిన ఈ ఊరేగింపు కార్యక్రమంలో ఉత్సవకమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనువాసరావు, కోశాధికారి కొణతాల నూక మహాలక్ష్మి నాయుడు,ఆలయ ప్రతినిధులు కొణతాల మురళీకృష్ణ,పి.వి.రమణ,కొణతాల ప్రసాద్,దాడి కృష్ణ, కాంద్రేగుల నాయుడు, పెంటకోట వెంకట సత్యనారాయణ సూరిశెట్టి నర్సింగరావు,కొణతాల కృష్ణంరాజు,కాంద్రేగుల శ్రీను, పెంటకోట సన్యాశినాయ్డు,పిళ్లా సత్యనారాయణ,బుద్ధ సంతోష్,గండేపల్లి మురళీ,పొలమరశెట్టి సూర్య, కొణతాల రవి,మల్ల రాజు,పెంటకోట లక్ష్మీనారాయణ,దాడి అప్పలనాయుడు,దొడ్డి భోగేష్, చదరం శేషు,కొణతాల బాబు,బుద్ధ ఎం ఎల్ వి ప్రసాద్,భీశెట్టి సంతోష్, యల్లపు నాయుడు,కొణతాల లోకేష్,దొడ్డి జీవన్,దొడ్డి జగన్నాధరావు,మద్దాల ఓమ్ శివ,పెంటకోట మంగరాజు,దాడి కిరణ్,విల్లూరి రెడ్డి నాయుడు,కొణతాల జయబాబు,దాడి భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కయాకింగ్ పోటీలను ప్రారంభించిన గంటా





**రుషికొండ, ఇన్నర్ వ్యూ జనవరి 28**

విశాఖ ఉత్సవ్ లో భాగంగా రుషికొండ బీచ్ లో కయాకింగ్ పోటీలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. మొత్తం 50 మంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. సింగిల్ కయాకింగ్ లో 25 మంది.. డబుల్ కయాకింగ్ లో మరో 25 మంది పోటీ పడుతున్నారు. విజేతలకు రూ.10 వేలు, రూ.5 వేల చొప్పున ప్రైజ్ మనీ అందజేయనున్నారు. పోటీల్లో పాల్గొన్న వారిని అధికారులు గంటాకు పరిచయం చేశారు. దేశంలో జరుగుతున్న అతిపెద్ద బీచ్ ఫెస్టివల్ విశాఖ ఉత్సవ్ ను విజయవంతం చేయాలని పిలునిచ్చారు. 9 రోజుల పాటు నిర్వహిస్తున్న ఉత్సవ్ లో భాగం కావడానికి ఇతర ప్రాంతాల నుంచి కూడా పర్యాటకులు వస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి మాధవి, జిల్లా క్రీడల అధికారి జూన్ గాలియట్, కార్పొరేటర్ లొడగల అప్పారావు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయం



**పరవాడ, ఇన్నర్ వ్యూ జనవరి 28**

పరవాడ మండలం ఏపీ ఈపీడీసీఎల్ ఈపి బోనంగి సెక్షన్ పరిధిలో గురువారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని ఏపీ ఈపీడీసీఎల్ కసింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి మురళీకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాడ చీపురుపల్లి 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్తు నిర్వహణ పనులు, విద్యుత్ తీగల కు వేలాడుతున్న చెట్ల కొమ్మలను తొలగించుట కొరకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు తిక్కవానిపాలెం, దళాయిపాలెం,వాడ చీపురుపల్లి, నాయుడుపాలెం, దోసూరు, ముత్యాలమ్మపాలెం పంచాయతీలు సంబంధిత గ్రామాలకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేయబడుతుందని తెలిపారు.అనకాపల్లి ఉత్సవ్ లో భాగంగా శుక్ర, శనివారాల్లో ముత్యాలమ్మపాలెం సముద్ర తీరంలో జరిగే బీచ్ ఫెస్టివల్ కు ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా ముందస్తుగా ఈ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పైన తెలిపిన ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఈ ఈ మురళీకృష్ణ కోరారు.

## ముత్యాలమ్మ పాలెం అభివృద్ధి కోసం అనకాపల్లి ఉత్సవ్‌ను జయప్రదం చేయండి

**- బీజేవైఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి మోస రామకృష్ణ..**



**పరవాడ, ఇన్నర్ వ్యూ జనవరి 28**

పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం లో అనకాపల్లి ఉత్సవ్ లో భాగంగా 2026 జనవరి 30, 31 తేదీలలో జరుగు ముత్యాలమ్మపాలెం ఉత్సవం ఇది కేవలం ఒక ఉత్సవం కాదు.. ఇది మన ప్రాంతము భవిష్యత్తుకు వేసే బలమైన పునాది. ఇప్పటి లాభాలకే కాదు,రేపటి తరాలకు ఉపయోగపడే అభివృద్ధి కోసం మన యువత ముందుకు రావాల్సిన సమయం ఇదే! మన ప్రాంతము-- మన బాధ్యత. యువత ముందుంటే అభివృద్ధి ఆగదు. కుటుంబ సభ్యులతో, స్నేహితులతో, పండుగ వాతావరణంలో కలిసి జరుపుకుందాం,ఉత్సవానికి వచ్చే ప్రతి ఒక్కరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవడం మన అందరి బాధ్యత. అందరం కలుద్దాం మన ప్రాంతాన్నిఅభివృద్ధి దిశగా నడిపిద్దాం అని బీజేవైఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి మోస రామకృష్ణ పిలుపునిచ్చారు.

# జిల్లా కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండాలి

## రాకపోకలు,సేవలకు ప్రజలు,ఉద్యోగుల అవస్థలు

## అందుబాటులో ఏర్పాటు చేయాలని చంద్రబాబుకు లేఖ రాసిన రత్నాకర్



**అనకాపల్లి, ఇన్నర్ వ్యూ జనవరి 28**

జిల్లాల విభజన తర్వాత నాలుగేళ్ల క్రితం ఏర్పడిన అనకాపల్లి జిల్లా కలెక్టర్,ఎస్పీ కార్యాలయాలు సామాన్య ప్రజలకు,ఉద్యోగులకు అందుబాటులో లేకపోవడం వలన పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ అన్నారు.బుధవారం రింగురోడ్డులో గల డీవీఆర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రత్నాకర్ మాట్లాడుతూ ఎస్పీ,కలెక్టర్ కార్యాలయాలకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు రవాణా సౌకర్యం గానీ,భోజనం, ఫలహారశాలలు లేకపోవడం వలన పలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ముఖ్యంగా ఎటువంటి సదుపాయాలు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అనకాపల్లి మున్సిపల్ జీవీఎంసీ కార్యాలయం రెండున్నర ఎకరాల స్థలంలో జీవీఎంసీ రెండస్తుల పార్కింగ్ కాకుండా ఏడంతస్తుల పరిపాలనా భవనం నిర్మించి కలెక్టర్ కార్యాలయంతో పాటు జీవీఎంసీ ప్రధాన కమిషనర్ క్యాంపు కార్యాలయంతోపాటు ఇతర ప్రాంతీయ కార్యాలయాలు కూడా నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని,మహిళలు సీఎం చంద్రబాబును కోరుతూ లేఖ రాయడం జరిగిందని తెలిపారు.అలాగే పట్టణ నడిబొడ్డున డీసీఎంఎస్ ఒక ఎకరా 60 సెంట్ల స్థలంను వీఎంఆర్డీ అభివృద్ధి చేసే ప్రాతిపదికన ఇచ్చి అక్కడ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ క్యాంపు ఆఫీసు,వివిధ ప్రభుత్వ కార్పొరేట్ కార్యాలయాలకు అద్దె ప్రాతిపదికన కేటాయించే విధంగా రెండు పార్కింగ్ అంతస్తులు కాక ఐదు అంతస్తుల పరిపాలనా భవనాలు నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని కూడా సీఎంను కోరడం జరిగిందన్నారు.దీనివలన డీసీఎంఎస్ కు రూపాయి. కూడా పెట్టుబడి లేకుండా కోట్లాది రూపాయల ఆస్తి మరియు అధిక ఆదాయం మొత్తంలో సమకూరుతుందన్నారు.గత వైసీపీ ప్రభుత్వం 120కోట్ల రూపాయల విలువైన డీసీఎంఎస్ ముందు భాగంలో పెట్రోలు బంకును ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకొంటే,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎంపీ సీఎం రమేష్ సహకారంతో ఆ పనులు నిలిపి స్థలాన్ని కాపాడడం జరిగిందన్నారు. మరలా ఇప్పుడు అదే వ్యక్తులు పనిని ప్రారంభించి విలువైన స్థలాన్ని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని, దీనివలన కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందన్నారు.జీవీఎంసీ, డీసీఎంఎస్ స్థలాల్లో ప్రభుత్వ భవనాలు నిర్మిస్తే జిల్లా ప్రజలకు సౌలభ్యంగా ఉండడంతో పాటు జీవీఎంసీ, వీఆర్డీఏ,డీసీఎంఎస్ సంస్థలకు ఆర్థికంగా ప్రయోజనం ఉంటుందని,విలువైన స్థలాలు అన్యాక్రాంతం కాకుండా ఉంటాయని తెలిపారు.దీనిపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు, జిల్లా కలెక్టర్,మంత్రులు,రాష్ట్ర పార్టీ అధ్యక్షులు,జిల్లా ప్రజాప్రతినిధులు కృషి చేసి జిల్లా యంత్రాంగాన్ని ఒకచోటకు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తారని రత్నాకర్ విజ్ఞప్తి చేశారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అర్చక పురోహిత సంక్షేమ సంఘం విశాఖ జిల్లా అధికార ప్రతినిధి గాభోగాపురపు కార్తికేయ శ్రీనివాస శర్మ



**తగరపువలస, ఇన్నర్ వ్యూ జనవరి 28**

తగరపువలస ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అర్చక పురోహిత సంక్షేమ సంఘం విశాఖ జిల్లా అధికార ప్రతినిధి గా భోగాపురపు కార్తికేయ శ్రీనివాస శర్మ నీ ఎన్నుకోబడ్డారు .అలానే విశాఖ జిల్లా ఉపకార్యదర్శి గా పెంట వెంకటరమణ శర్మ ను జిల్లా కమిటీ సభ్యులుగా రామాయణం మారుతీ ప్రసాద్ ఎన్నుకోవడం జరిగింది ఈ పదవులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అధికార్ల కాళిదాసు చేతుల మీదుగా నియామక పత్రం అందుకోవడం జరిగిందని సంఘం అధికార ప్రతినిధి కార్తికేయ శర్మ తెలియజేసారు.విశాఖ జిల్లా అధ్యక్షులు ఎ.సుధీర్ కుమార్ శర్మ జిల్లా కార్యదర్శి ఎం. సంపత్ కుమార్ సలహాదారు ఆర్. బి .ఎస్ కుమార్ సంఘం సభ్యులు పాల్గొన్నారని తెలిపారు.

# 13వ వార్డులో గృహ స్వాధీన పత్రాల పంపిణీ

## కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు చేతుల మీదుగా అందజేత

**ఆరిలోవ, ఇన్నర్ వ్యూ జనవరి 28**

విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు 13వ వార్డు సచివాలయం--5 పరిధిలో పద్మనాభం మండలం నరసాపురం గ్రామంలో లబ్ధిదారులకు గృహ స్వాధీన పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు చేతుల మీదుగా లబ్ధిదారులకు గృహ స్వాధీన పత్రాలను అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో సెంటు స్థలంలో ఇళ్ల నిర్మాణం కోసం ఎంపికైన లబ్ధిదారులకు హామీ పత్రాలు మాత్రమే ఇచ్చి నిర్లక్ష్యంగా వదిలేశారని, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జెపిఆర్ కనస్ట్రక్షన్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని గృహ నిర్మాణాలను పూర్తి చేసి ప్రజలకు న్యాయం చేస్తోందని నాయకులు తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, సూపర్ సిక్స్ పథకాల ద్వారా పేదల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొస్తోందని వివరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు స్పందిస్తూ కూటమి ప్రభుత్వ పాలన ప్రజలకే అంకితమై ఉందని, వార్డులో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.



రాబోయే ఎన్నికల్లో కూడా కూటమి ప్రభుత్వాన్ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని స్పష్టంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, ఉపాధ్యక్షులు కిల్లంశెట్టి శ్రీనివాసరావు, తెలుగు యువత అధ్యక్షులు వడిసెల శ్రీనివాసరావు, యూనిట్ ఇన్చార్జి కరణం సంజీవరావు, బీసీ సెల్ ఉపాధ్యక్షులు కనకల శ్రీనివాసరావు, కుర్రి లక్ష్మి, షేక్ సైరాబాను, రామచంద్ర, శ్రీనివాస్, రెడ్డి సత్తిరాజు, మాధవ సాహు, యల్లమిల్లి రామకృష్ణతో పాటు సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## లిపీఎఫ్ ప్రాంతీయ కమిషనర్ కె.అవినాష్ కుమార్ నీ కలిసి వినతి పత్రం అందించిన పెన్షనర్ల సంఘం



**తగరపువలస, ఇన్నర్ వ్యూ జనవరి 28**

తగరపువలస స్థానిక చిట్టి వలస జూట్ మిల్ పెన్సర్ల సంఘం సభ్యులు విశాఖపట్నం పీఎఫ్ ప్రాంతీయ కమిషనర్ కె .అవినాష్ కుమార్ నీ కలిసి వినతి పత్రం ఇచ్చారు .ఈ సమస్యపై కమిషనర్ సానుకూలంగా స్పందించి మీ సమస్యలను తొందరగా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు 5 ట్రైల్ టెన్ డి ఫారం పెన్షనర్ సభ్యులందరికీ ఈ కార్యక్రమంలో పెన్షనర్ సంఘం సభ్యులు దామోదర బాబాజీ మోర అప్పలరాజు పంపాను సూర్యనారాయణ .సింగిడి అప్పారావు. తదితరులు కమిషనర్ ని కలిశారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లంకిలో ఘనంగాఫేర్వెల్ డే




**ఆనందపురం, ఇన్నర్ వ్యూ జనవరి 28**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లంకి లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాడిశెట్టి రమేష్ కుమార్ అధ్యక్షతన ఫేర్వెల్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆనందపురం సిఐ వాసు నాయుడు విచ్చేసి విద్యార్థులకు చట్టం గురించి విద్యార్థులు చేసే తప్పులు గురించి ఎలా చదవాలో తప్పు చేస్తే జీవితం ఎలా నాశనం అవుతుందో 25 సంవత్సరాలు కష్టపడితే 75 సంవత్సరాలు సుఖంగా ఉంటారని తెలియజేస్తూ విద్యార్థులకు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఏ తప్పు చేయకుండా ఉండాలని మంచి క్రమశిక్షణతో మెలగాలని సిఐ వాసనాయుడు తెలిపారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ లక్ష్మణరావు ఎంపీటీసీ పడాల అప్పలనాయుడు జనసేన అధ్యక్షులు గోవింద్ బాలు ,బిజెపి నాయకులు ఎల్ఐసి ప్రసాద్ , ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నా రాజు, విద్యార్థులకు పాల్గొన్నారు.

# గీతం భూ కబ్జాపై 30న మహాధర్నాను జయప్రదం చేయండి

## 30న జీవీఎంసి వద్దకు తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి పిలుపు





**విశాఖపట్నం, ఇన్నర్ వ్యూ జనవరి 28**

విశాఖ గీతం యూనివర్సిటీ కి ఆక్రమిత భూముల క్రమబద్దీ కరణకు వ్యతిరేకంగా ఈ నెల 30 న జీవీఎంసి గాంధీ విగ్రహం వద్ద 11 గంటలకు జరిగే మహా ధర్నా జయ ప్రదం చేయాలనీ మాజీ మాజీ ఎమ్మెల్యే ,వైసీపీ విశాఖ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్తవాసుపల్లి గణేష్ కుమార్ కోరారు. ఆసీలమెట్ట పార్టీ కార్యా లయంలో బుధవారం రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండ రాజీవ్ గాంధీ తో కలిసి దక్షణ శ్రేణుల సమన్వయ సమావేశంలో అయన మాట్లాడారు. విశాఖ రూరల్ మండలం, ఎండాడ, ఋషికొండ గ్రామాల్లోని గీతం అక్రమణలో ఉన్న విలువైన 54.79 ఎకరాలు ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారుి. గీతం విశ్వ విద్యాలయం, గీతం హాస్పిటల్ యాజమాన్యం ఆక్రమణలో ఉన్న విశాఖపట్నం రూరల్ మండలం ఎండాడ గ్రామ సర్వే నెం. 15/1నుండి 15/5 వరకు 24.51 సెంట్లు, 16/4 లో 1.95 సెంట్లు, 17/27 లో 1.01 సెంట్లు, 17/30 లో 1.09 సెంట్లు, 18/2 లో 1.03 సెంట్లు, 20/5 లో 5.60 సెంట్లు, 20/10 లో 1.50 సెంట్లు, 20/12 లో 0.10 సెంట్లు, 191/1 లో 0.48 సెంట్లు, 191/2 లో 0.86 సెంట్లు, 191/9 లో 0.70 సెంట్లు వెరసి మొత్తం విస్తీర్ణం 42 ఎకరాల 39 సెంట్లు వుందని తెలిపారు. ఋషికొండ గ్రామ సర్వే నెం37/2 లో 4.29 సెంట్లు, 38/1బి లో 7.27 సెంట్లు, 53/4 లో 0.03 సెంట్లు,55/3 లో 0.35 సెంట్లు, 61/5 లో 0.40 సెంట్లు,61/5 లో0.06 సెంట్లు వెరసి మొత్తం విస్తీర్ణం 12 ఎకరాల 40 సెంట్లు, వుందని పేర్కొన్నారు. రెండు గ్రామాల్లోని మొత్తం విస్తీర్ణం 54 ఎకరాల 79 సెంట్లు ఉంటుందని, వీటి విలువ 5 వేల కోట్లని అయన గుర్తు చేశారు. ఈ భూమిని రెగ్యులైజేషన్ చేసుకోవడానికి ఈనెల 30 వ తేదిన జరిగే జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో ఆమోదం కోసం 15 వ ఎజెండాగా పెట్టారని పేర్కొన్నారు. ఇది పూర్తిగా అప్రజాస్వామ్యం అని దుయ్యబట్టారు. ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన వారు ప్రభుత్వం, ప్రజలు ఆస్తులు కాపాడవలసినది పోయి అధికారం అడ్డం పెట్టుకొని ప్రభుత్వం భూములు హారతి కర్పూరం లా స్వాహా చేసే పద్దతి ఆపాలని అయన కోరారు . గీతంకి ప్రభుత్వ భూములు సంతర్పణ చేయడానికి అక్కడ ఉచిత విద్య అందుబాటులో లేదని స్పష్టం చేశారు. బాధ్యతాయుత మైన ఎం పీ పదవిలో వున్నా శ్రీ భరత్ ఇటువంటి చర్యలకు పాల్పడడం దురదృష్టకరం అన్నారు. మహా ధర్నాకి వైసీపీ నేతలు, కార్యకర్తలు అన్ని అనుబంధ సంఘాలు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో దక్షిణ వార్డు ప్రెసిడెంట్లు అనుబంధ సంఘాల నాయకులు సీనియర్ నాయకులు మహిళా నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెట్టుబడులు.. ఉపాధి దిశగా వేగవంతమైన చర్యలు

### ఏడి.ఐ.ఈ.పి.సి. సమావేశంలో కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్





**విశాఖపట్నం, ఇన్నర్ వ్యూ జనవరి 28**

పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పనా దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ (ఐ×జుూజ) సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగింది. జిల్లాలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అనుమతులు వేగవంతం చేసి, పెట్టుబడిదారులకు సహకారం అందించాలని చెప్పారు. ఎంఎస్ఎంఈ నానో పార్కుల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని, పారిశ్రామిక ప్రాంతాల్లో మౌలిక వసతులు, రవాణా సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఎం.ఓ.యు.ల అమలు స్థితి, పెట్టుబడుల ప్రగతిని తెలియజేసే ఇన్వెస్ట్మెంట్ ట్రాకర్పై పర్యవేక్షణ మరింత పెరగాలని సూచించారు. అలాగే ఇటీవల ఉద్యోగాలు కోల్పోయిన కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమల శాఖ జీఎం ఆదిశేషు, ఏపీఐఐసీ, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఆంధ్ర మెడికల్ కాలేజీలో 'ఈ-హాస్పిటల్' డిజిటలైజేషన్ పై శిక్షణ కార్యక్రమం

**విశాఖపట్నం, ఇన్నర్ వ్యూ జనవరి 28**

వైద్య సేవలను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్' డిజిటలైజేషన్ ప్రక్రియపై ఈరోజు ఆంధ్ర మెడికల్ కాలేజీలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆడిటోరియంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ డైరెక్టర్ శ్రీ కె. శ్యామల్ రావు, అడిషనల్ డి.ఎం.ఇడాక్టర్ వెంకటేశ్వరరావు, నోడల్ ఆఫీసర్డాక్టర్ అనురాధ, మరియుశ్రీ ఎం. ప్రేమ్ నిస్సిహాజరై డిజిటలైజేషన్ విధానంపై సిబ్బందికి పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చారు. ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్డాక్టర్ కె.వి.ఎస్.ఎం. సంధ్యా దేవి, కేజీహెచ్ సూపరింటెండెంట్డాక్టర్ ఐ. వాణిఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఏఎంసీ పరిధిలోని కేజీహెచ్, విక్టోరియా, ఈ.ఎన్.టి, మెంటల్ కేర్, రీజనల్ ఐ హాస్పిటల్, ఆర్.సి.డి మరియు విమ్స్ ఆసుపత్రుల నుండి హెచ్ఓడీలు, అడ్మినిస్ట్రేటర్లు, మెడికల్ ఆఫీసర్లు, నర్సింగ్, ఫార్మసీ మరియు టెక్నికల్ సిబ్బంది ఈ శిక్షణలో పాల్గొన్నారు. శిక్షణ సమయంలో ఎలక్ట్రానిక్ హాస్పిటల్ వ్యవస్థ యొక్క ప్రాముఖ్యత, ఉపయోగాలు మరియు భవిష్యత్ లాభాలపై వివరంగా అవగాహన కల్పించబడింది. పాల్గొన్న వారి సందేహాలన్నింటికీ సమాధానాలు ఇచ్చి, ఇంటరాక్టివ్ చర్చ నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్డాక్టర్ కె.వి.ఎస్.ఎం. సంధ్యా దేవిమరియు సూపరింటెండెంట్డాక్టర్ ఐ. వాణిమాట్లాడుతూ.. డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అయితే, దీని అమలులో ఎదురయ్యే కొన్ని సాంకేతిక ఇబ్బందులను అధిగమించడానికి తగినమౌలిక సదుపాయాలు మరియుఅదనపు మానవ వనరులను ప్రభుత్వం సమకూర్చాలని వారు శిక్షకుల బృందానికి విన్నవించారు. అవసరమైన వనరులు అందిస్తే, ఈ కొత్త టెక్నాలజీ ద్వారా ఆసుపత్రులలో పని ఒత్తిడిని తగ్గించి, రోగులకు మరింత పారదర్శకమైన సేవలు అందించవచ్చని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. డిజిటల్ విప్లవం ద్వారా వైద్య సేవల్లో జవాబుదారీతనం పెరుగుతుందని, ఈ మార్పును అందరూ సమర్థవంతంగా అమలు చేయాలని ప్రిన్సిపాల్డాక్టర్ కె.వి.ఎస్.ఎం. సంధ్యా దేవిమరియు సూపరింటెండెంట్డాక్టర్ ఐ. వాణి కోరారు.

## సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారత మాతా పూజ కార్యక్రమం





**పరవాడ, ఇన్నర్ వ్యూ జనవరి 28**

సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారత మాతా పూజ కార్యక్రమం చేయడం జరిగింది.2026 జనవరి 27వ తేదీన పరవాడ మండలం తిక్కవానిపాలెం గ్రామంలో భారతమాత పూజ కార్యక్రమం అనంతరం శ్రీ శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి తీర్థం సందర్భంగా గాయిత్రి హోమం చేయడం జరిగింది. అంగరంగ వైభవంగా ముగ్గులు పోటీలు, కొలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు,భజనా కార్యక్రమం చేయడం జరిగింది. సేవగరిడి, కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమాలు, అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పెద్దలు, ఆలయం కమిటీ సభ్యులు, ధార్మిక జట్టు సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గరుగుబిల్లిలో పిల్లల పార్కును ప్రారంభించిన జిల్లా కలెక్టర్




**గరుగుబిల్లి, ఇన్నర్ వ్యూ జనవరి 28**

గరుగుబిల్లి మండల కేంద్రంలో చిన్నారుల వినోదం, ఉల్లాసం కోసం నూతనంగా ఏర్పాటు చేసిన చిన్న పిల్లల పార్కును జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి బుధవారం ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కత్తిరించి పార్కును సందర్శించిన అనంతరం, అక్కడ ఏర్పాటు చేసిన వివిధ ఆట పరికరాలను ఆయన పరిశీలించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో గ్రామీణ ప్రాంత పిల్లలకు, పట్టణ ప్రాంతాలకు దీటుగా వినోద సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ పార్కును తీర్చిదిద్దారని అన్నారు. పార్కులో చిన్నారుల కోసం ఊయలలు, జారుడు బల్లలు, ఆట పరికరాలతో పాటు పెద్దలు కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లల శారీరక, మానసిక వికాసానికి ఆటలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామస్తులు, పంచాయితీ సిబ్బంది ఈ పార్కును శుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలను సంరక్షించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ సూచనలతో తమ గ్రామంలో ఇలాంటి చక్కని పార్కు అందుబాటులోకి రావడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్ కె.ఇందుమతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఏపీపీఏపీ సంఘం విశాఖ జిల్లా శాఖ

# నూతన కార్యవర్గం ఏర్పాటు

**జిల్లా అధ్యక్షులుగా అంబటిపూడి సుధీర్ కుమార్ శర్మ ,జిల్లా కార్యదర్శిగా మావూదూరు సంపత్ కుమార్ శర్మ**




**విశాఖపట్నం, ఇన్నర్ వ్యూ జనవరి 28**

ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అర్చక పురోహిత సంఘం విశాఖ జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఏర్పాటు అయ్యింది రాష్ట్ర కార్యదర్శి అధికారుల కాళీదాస్ చేతులు మీదగా నూతనంగా ఎన్నిక అయ్యిన కార్యవర్గ సభ్యులకు నియామకం పత్రాలు అందించి శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా కార్యవర్గ సభ్యులకు తమకు ఇచ్చిన పదవిని చక్కగా నిర్వర్తించమని చెప్పడం జరిగింది జిల్లా అధ్యక్షులు సుధీర్ కుమార్ శర్మ మాట్లాడుతూ మన సంఘం మరింత బలోపేతం చేస్తూ మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ సంఘంకు పేరు ప్రాఖ్యాతలు తీసుకురావా లని అన్నారు జిల్లా కార్యదర్శి సంపత్ కుమార్ శర్మ మాట్లాడుతూ మన సంఘం అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేసి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు అధ్యక్షులు సుధీర్ కుమార్ శర్మ మాట్లాడుతూ నూతన కార్యవర్గ సభ్యుల వివరాలును సభా ముఖంగా తెలియజేసారు గౌరవ అధ్యక్షులుగా బ్రహ్మశ్రీ రావూరి సుబ్రహ్మణ్యం,అధికార ప్రతినిధిగా భోగాపురపు కార్తికేయ శ్రీనివాస్,గౌరవ సలహాదారులుగా బ్రహ్మశ్రీ రాంబిల్లి బుచ్చి భాస్కర కుమార్ శర్మ,బ్రహ్మశ్రీ పట్నాల ప్రసాద్,విశాఖ జిల్లా అధ్య క్షులుగా బ్రహ్మశ్రీ అంబటి పూడి సుధీర్ కుమార్ ఉపాధ్యక్షులుగా ఇప్పిలి రామకృష్ణ,లింగం కామేశ్వ రావు,మంగిపుడి సుబ్రహ్మణ్యం,జిల్లా కార్యదర్శి బ్రహ్మశ్రీ మావూడురు సంపత్, ఉప కార్యదర్శులుగా ఎర్ర గుంట్ల సంపత్ కుమార్,ఏడిద గురునాధ పెంట వేంకట రమణ,పప్పు సాయి గణేష్ కోశాధికారిగా బ్రహ్మశ్రీ మురపాక అనిలకుమార్ ఉపకోశాధికారిగా వేడూరి శ్రీనివాస్,మీడియా ఇంచార్జ్గా గరిమెళ్ళ శ్రీకాంత్,మావూడూరు ఉదయ్,సోషల్ మీడియా ఇంచార్జ్ గాప్రవీణ్ నంబూద్రి, ఇంచార్జ హెడ్ ముడియా నర సింహమూర్తి,కమిటీ మీటింగ్ ఆర్గనైజేషన్ గా గంటి కిరణ్ కమిటీ సభ్యులు 11 మంది బూరెల.నరసింహ,రామాయణం మారుతీ ప్రసాద్,ఆంధ్ర శేషాద్రి,కొట్ర లక్ష్మి నారాయణ నియమితులయ్యారని అయిన వివరించారు వీరందరికి రాష్ట్ర కార్యదర్శి అధికారుల కాళిదాస్ నియామక పత్రాలు ఇచ్చి అందరికి శుభాభినందనలు తెలిపారు.

# భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలి...తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి



**విశాఖపట్నం, ఇన్నర్ వ్యూ జనవరి 28**

అమ్మవారి దర్శనార్థం దేవస్థానానికి వచ్చే భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలని విశాఖ పట్నం తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని పెద వాల్తేరు శ్రీ పోలమాంబ దేవాలయం ధర్మ కర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా నియమించబడిన ధర్మ కర్తల మండలి సభ్యులంతా ఎండోమెంట్ చట్టాల ప్రకారం నడుచుకొని ఎటువంటి అవినీతికి గానీ బంధు ప్రీతికి కానీ లోనవకుండా కేవలం భక్తులకు సౌకర్యాల కల్పన మీద దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరామ్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన ధర్మ కర్తల మండలి దేవస్థానం అభివృద్ధికి కృషి చేయడంతో పాటుగా సామాన్య భక్తులకు మెరుగైన సేవలు అందించాలని దిశా నిర్దేశం చేశారు. తమకు వచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకుని మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ధర్మ కర్తల మండలి అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేసిన మద్ది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను అధ్యక్షునిగా నియమించిన టీడీపీకి, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా పని చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ కర్తల మండలి సభ్యులుగా ఎ.మంగరాజు, పి. అనిల్ కుమార్, పి.వాసు, సిహెచ్.ఆనంద రెడ్డి, వి శ్రీనివాస్, వి. పూర్ణ, కె.సత్య కౌసల్యా రాణి, ఎస్.ఎస్.శ్రీనివాసా చార్యులు తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ ఛైర్మన్ మరడ శ్రీనివాస్ రెడ్డి, టీడీపీ నాయకుడు బొట్టా వెంకట రమణ, పీతల అమరేంద్ర, టీడీపీ మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన రెడ్డి, పెద వాల్తేరు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ బైరెడ్డి గోవింద రెడ్డి, 20వ వార్డు టీడీపీ అధ్యక్షుడు కంభాపు శివారెడ్డి, టిడిపి నాయకుడు గొరుసు అప్పల రెడ్డి, 17వ వార్డు టీడీపీ నాయకుడు కాళ్ల శంకర్, దేవస్థానం కార్యనిర్వహణాధికారి గాయత్రి, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింహాద్రి అప్పన్న చెంత టీమిండియా తారలు



**సింహాచలం, ఇన్నర్ వ్యూ జనవరి 28**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాచలంలోని శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని టీమిండియా క్రికెట్ తారలు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారత క్రికెట్ జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఆల్రౌండర్ అక్షర్ పటేల్, స్పిన్నర్ రవి బిష్ణోయ్లు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం తొలుత కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్న అనంతరం వేద పండితులు వేదమంత్రాలు, నాదస్వర వాయిద్యాల నడుమ పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీమిండియా ఫీల్డింగ్ కోచ్ దిలీప్, మాజీ టీమిండియా మేనేజర్ పులపర్తి వెంకటరామ్ ప్రశాంత్, అపెక్స్ మెంబర్ విష్ణుదంతు, ఏసీపి ఆర్.వి. నాగరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. సుజాత ఆదేశాల మేరకు సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణాధికారి కె. వెంకటేశ్వరరావు క్రికెట్ జట్టుకు ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. దర్శనానంతరం వేద పండితులు అతిథులకు వేద ఆశీర్వచనం అందజేశారు. స్వామివారి శేష వస్త్రంతో గౌరవించి ప్రసాదాలు అందజేశారు. స్వామివారి సన్నిధిలో గడిపిన క్షణాలు ఎంతో ఆత్మశాంతినిచ్చాయని గౌతమ్ గంభీర్, సూర్యకుమార్ యాదవ్ తెలిపారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటనతో సింహాచల క్షేత్రం భక్తుల సందడితో ఉత్సాహంగా మారింది. దేశం కోసం ఆడే క్రీడాకారులపై స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అర్చకులు ఆకాంక్షించారు.

# మారుమూల గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే లక్ష్యం

## కొమరాడ మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

## రూ. 23.44 కోట్లతో 11 డోలీ గ్రామాల రోడ్లకు శంకుస్థాపన

## దశాబ్దాలుగా రవాణాలేని గ్రామాలకు మార్గం సుగమం

## అత్యవసర సమయాల్లో త్వరితగతిన అందనున్న వైద్య సేవలు

## జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి







**పార్వతీపురం, ఇన్నర్ వ్యూ జనవరి 28**

గిరిజన మారుమూల గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం కృషిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. కురుపాం నియోజక వర్గంలోని కొమరాడ మండలంలో గల పలు రహదారి పనులను కురుపాం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరితో కలిసి జిల్లా కలెక్టర్ బుధవారం శంకుస్థాపన చేశారు. రూ.23.44 కోట్లతో 11 డోలీ గ్రామాల్లోని 60 బీటీ రోడ్లకు శంకుస్థాపన కాగా, దీంతో ఎన్నో దశాబ్దాలుగా రవాణాలేని డోలీ గ్రామాలకు మార్గం సుగమం కానున్నట్లు చెప్పారు. ముందుగా కొమరాడ మండలం తీగలపాడు గ్రామం నుండి జొప్పంగి గ్రామానికి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ స్వయంగా ప్రొక్లయినర్ నడిపి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద మండలంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం భారీ నిధులు మంజూరు చేసిందన్నారు. మండలంలోని వివిధ గ్రామాలను కలుపుతూ సుమారు రూ. 23 కోట్ల 44 లక్షల అంచనా వ్యయంతో మంజూరైన 11 ప్రధాన బి.టి. (డోలీ) రోడ్ల నిర్మాణ పనులకు ప్రజా ప్రతినిధులతో కలిసి ఘనంగా శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ రోడ్ల నిర్మాణం పూర్తయితే గిరిజన ప్రాంతాల్లోని గ్రామాలకు రాకపోకలు సులభతరం కావడమే కాకుండా, అత్యవసర సమయాల్లో వైద్య సేవలు త్వరితగతిన అందుతాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా రహదారి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న తమ గ్రామాలకు రోడ్లు మంజూరు చేసినందుకు కురుపాం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి కృతజ్ఞతలు తెలిపారు. కాగా స్థానిక ప్రజలు, నాయకులు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ కు సంప్రదాయ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి,సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఇంజినీరింగ్ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ పాలెంలో బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను పరిశీలించిన పంచకర్ల రమేష్ బాబు







**పరవాడ, ఇన్నర్ వ్యూ జనవరి 28**

పరవాడ మండలం ముత్యాలంపాలెం గ్రామంలో ఈ నెల 30, 31 వ తేదీన అనకాపల్లి ఉత్సవ్ లో భాగంగా ముత్యాలమ్మ పాలెం బీచ్ ఫెస్టివల్ కోసం జరుగుతున్న ఏర్పాట్లను స్థానిక మండల నాయకులు, అధికారులు, గ్రామ నాయకులు తో జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు కలిసి ఏర్పాట్లు ను పరిశీలించారు. అనంతరం అనకాపల్లి ఉత్సవ్ కు సంబంధించిన వివిధ శాఖల ఉన్నతాధికారులకు సూచనలు సలహాలు ఇచ్చారు. అదేవిధంగా వాలంటీర్లకు కూటమి నాయకులకు వారి వారి బాధ్యతలు అప్పగించారు. అందరూ సమిష్టి కృషితో ఉత్సవాలు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ మండలం అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జీలుగు కల్లు పై ఎక్సైజ్ అధికారులు దాడులు చేయడం ఆపాలి.

**పార్వతీపురం, ఇన్నర్ వ్యూ జనవరి 28**

గిరిజన ప్రాంతాల్లో జీలుగు కల్లు ను ప్రకృతి ఇచ్చే పాలు గా సేవిస్తారని ఇది ఏడాది శీతాకాలంలో నవంబర్ డిసెంబర్ జనవరి నెలల్లో మాత్రమే దొరుకుందని దీనిని గిరిజనులు చాలా ఏళ్ల క్రితం నుండి సేవిస్తున్నారు. దీంట్లో ఎటువంటి హానికరం ఉండదని గిరిజనుల ఆచారంలో ఒక భాగమని అలాంటి జీలుగు కళ్ళు పై ఎక్సైజ్ అధికారులు దాడులు చేయడం సరైన పద్ధతి కాదని ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆరిక చంద్రశేఖర్ మండిపడ్డారు. అనంతరం మాట్లాడుతూ జీలుగు కళ్ళు లో ఎటువంటి హానికరం పదార్థాలు లేవని తేల్చిన ఎక్సైజ్ అధికారులే ఈరోజు గిరిజన అమ్ముకునే జీలుగు కళ్ళు పై దాడులు చేయడం ఎంతవరకు సమంజేసమని అన్నారు అనేక గ్రామాల్లో నాయకులు పేర్లను అడ్డంపెట్టుకుని అక్రమంగా నడుపుతున్న బెల్ట్ షాపులు నడుపుతున్నారని వారి పై దాడులు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.



# స్మార్ట్ సిటీ కార్యాలయంలో నగర రవాణా వ్యవస్థపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం

## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, ఇన్నర్ వ్యూ జనవరి 28**

విశాఖ నగరంలో రవాణా సౌలభ్యం మెరుగుపర్చడంతో పాటు పట్టణ రవాణా వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో మంగళవారం 27.01.2026వ తేదీన స్మార్ట్ సిటీ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించడమైనదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. ఈ సమావేశానికి విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం. శ్రీ భరత్ అధ్యక్షత వహించగా, జీవీఎంసీ కమిషనర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి సమన్వయం చేయబడింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్, నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి హాజరుకాగా, జీవీఎంసీ కమిషనర్ శ్రీ కేతన్ గార్గ్తో పాటు అర్బన్ మాస్ ట్రాన్సిట్ కంపెనీ లిమిటెడ్ (ఖమీజ) అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ నగర జనాభా పెరుగుదల, ట్రాఫిక్ రద్దీ, అమలులో ఉన్న మరియు ప్రతిపాదిత మౌలిక వసతుల అభివృద్ధి పనులు, ప్రజా రవాణా అవసరాలు, భవిష్యత్ పట్టణ విస్తరణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని బహుళ రవాణా మార్గాలతో కూడిన (వీబశ్రీఅ-ఎశీఝశ్రీ) నగర రవాణా ప్రణాళికను రూపొందించాలని సూచించారు. ఇందుకు అనుగుణంగా తక్షణ, మధ్యకాలిక మరియు దీర్ఘకాలిక పరిష్కారాలతో కూడిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకమని, డేటా ఆధారిత ప్రణాళికతోనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత, అమలు చర్యలు నగర రవాణా ప్రణాళికలో ప్రధాన భాగాలుగా ఉండాలని పేర్కొన్నారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇప్పటికే మల్టీ-మోడల్ సిటీ మొబిలిటీ ప్లాన్పై క్రియాశీలకంగా పని చేస్తోందని వెల్లడించి, ప్రతిపాదిత చర్యల అమలుకు మహా విశాఖ నగరపాలక సంస్థ పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ఖమీజ అధికారులు ప్రస్తుత నగర రవాణా పరిస్థితులను వివరించి, రవాణా సామర్థ్యాన్ని మెరుగుపర్చేందుకు సాధ్యమైన వ్యూహాలను తెలిపారు. సమావేశం ముగింపులో విశాఖపట్నాన్ని సురక్షితమైన, సౌకర్యవంతమైన, సమగ్ర రవాణా వ్యవస్థతో కూడిన భవిష్యత్ నగరంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ పి.వి.సత్యనారాయణ రాజు, అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ, స్మార్ట్ సిటీ మేనేజర్ ఆనంద్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వరంలా మారనున్నా మోదీ సర్కారు తీసుకొచ్చిన వీబీజీ రామ్ జీ చట్టం - పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్



**ఆనందపురం, ఇన్నర్ వ్యూ జనవరి 28**

జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక శుభవార్తను ప్రకటన చేసింది అని బీజేపీ నాయకులు మాజీ కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ ఆనందపురం మండలం లో పలు ప్రాంతాల్లో వ్యవసాయ రైతుకూలీలు తో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కోట్లాది గ్రామీణ ప్రాంతాల్లో కూలీల జీవనాధారంగా నిలుస్తున్న వీబీ జీ రామ్ తో రైతులకు భరోసా ఈ పథకాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా కొత్త వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చింది. జాతీయ ఉపాధి హామీ పథకం. వీబీ జీ రామ్ చట్టం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించడం, గ్రామీణ ప్రాంతాల్లో వలసలను తగ్గించడం,గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోంది. ఈ పథకం వల్ల అనేక మంది మన దేశంలో, మన రాష్ట్రంలో అనేక పేద కుటుంబాలు సంవత్సరానికి కనీసం 100 రోజుల ఉపాధి పొందుతూ జీవనోపాధి సాగిస్తున్నారు.వ్యవసాయ పనులు లేని కాలంలో కూడా ఉపాధి లభించడం వల్ల గ్రామీణ కూలీలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా మారింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద కీలక మార్పులు చేసింది. ఇప్పటి వరకు ఉన్న 100 రోజుల పని హామీని 125 రోజుల వరకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇది గ్రామీణ కూలీలకు మరింత ఉపాధి అవకాశాలను కల్పించడంలో కీలకంగా మారనుంది. అదేవిధంగా కూలీల వేతనాన్ని కూడా పెంచింది. ఇప్పటి వరకు రోజుకు ?250గా ఉన్న కూలీ వేతనాన్ని 307కు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది ఈ నిర్ణయం వల్ల కూలీల ఆదాయం పెరిగి, కుటుంబ అవసరాలను మెరుగుగా తీర్చుకునే అవకాశం లభించనుంది.

# ఉపాధి పనుల కోసం ఎదురు చూపులు...!

## జనవరి ముగుస్తున్నా పనులు కల్పించని వైనం

## పనుల్లేక గ్రామాల్లో ఖాళీగా ఉంటున్న ప్రజలులి

## జి రామ్ జి వలన ఇంకా కష్టాలు చూడాల్సి వస్తుంది

## బాలగుడబ గ్రామంలో ఎంజి నరేగా బచావో కార్యక్రమాన్ని నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




**పార్వతీపురం, ఇన్నర్ వ్యూ జనవరి 28**

పార్వతీపురం మన్యం జిల్లాలో ఉపాధి పనుల కోసం వేతనదారులు ఎదురుచూస్తున్నారని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు, జిల్లా కార్యాలయ ఇన్చార్జ్ కోలా కిరణ్ కుమార్ తదితరులు పార్వతీపురం మండలంలోని బాలగుడబ గ్రామంలో ఎంజి నరేగా బచావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధి వేతనదారులు వారు సమస్యలు కాంగ్రెస్ పార్టీ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. జనవరి ముగుస్తున్న ఇప్పటివరకు పనులు ఇవ్వలేదన్నారు. రెండు పూటలా పనులు కష్టంగా ఉన్నాయన్నారు. పనులు లేక అందరూ ఇళ్లల్లో ఖాళీగా ఉన్నామన్నారు. గిట్టుబాటు కూలి రావడం లేదని వేతన దారులు కాంగ్రెస్ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడం వల్లే ఈ కష్టాలు ప్రారంభమయ్యాయి అన్నారు . 2005లో ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నేతృత్వంలో రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, కిషోర్ చంద్రదేవ్ తదితరులు గ్రామీణ ఎస్ టి, ఎస్ సి, బిసి, బడుగు బలహీన పేదలకు ఆకలి తీర్చేందుకు ఎంజి నరేగా చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. వంద రోజులు పని కల్పించే హక్కుని కల్పించిందన్నారు. వేతనాల చెల్లింపు శ్వాసలాడిట్ అంతా పారదర్శకంగా బ్యాంకు ఖాతాలతో వ్యక్తిగత నమోదు తో జరిగిందన్నారు. స్థానిక వనరులు బాగు చేసుకునే వీలుగా పనులు నిర్ణయించడం ప్రజలకే అప్పగించిందన్నారు. 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం భరిస్తూ పేద ప్రజల ఆకలి తీర్చిందన్నారు. అటువంటి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీని రద్దుచేసి జి రామ్ జి తీసుకురావడం బిజెపి చేసిన దుర్మార్గమైన పని అని అభిప్రాయపడ్డారు. ఏ ప్రభుత్వాలైనా ప్రజా సంక్షేమమే పరమావధిగా పని చేయాలన్నారు. బిజెపి తెచ్చిన జి రామ్ జి చూస్తే పేదల భూములకు నష్టం వాటిల్లి ప్రమాదం ఉందన్నారు. అలాగే అటవీ హక్కుల చట్టానికి కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. అటవీ హక్కుల చట్టం గిరిజన బాలికలకు వ్యక్తిగత హామీ కల్పించాలన్నారు. 40% ఆర్థిక భారంతో రాష్ట్రాలు ఇబ్బందులు పడి వేతనదారులకు ఇబ్బందులు పెట్టే అవకాశం ఉందన్నారు. 60% నిధులు కేంద్ర ఇవ్వటం సరికాదన్నారు. 90% నిధులు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉపాధి హామీ చట్టాన్ని ప్రజలకు ఉపయోగపడేలా మరింత మెరుగు పరుస్తామన్నారు. జి రామ్ సేవలన పేదలు పనులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి వేతనదారులందరూ ఎంజి నరేగా సాధించేందుకు ముందుకు రావాలన్నారు. జి.రాం జీని వ్యతిరేకించాలన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ ముద్దు... జి రామ్ జి వద్దని నినదించారు.

# అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ఆశయం

– శాసనసభ్యులు ఉగ్ర



**కనిగిరి, ఇన్నర్ వ్యూ జనవరి 28**

అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ఆశయమని ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక అమరావతి గ్రౌండ్స్ లో పామూరు మండలం ఇనిమెర్ల గ్రామానికి చెందిన సుమారు 300 కుటుంబాలు శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రజలు కోరుకున్న మంచి పాలనను అందించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసే తెలుగుదేశం పార్టీ పట్ల విశేష ఆదరణ, నమ్మకం పెరుగుతుందని అన్నారు. ఇనిమెర్ల గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. ఇనిమెర్ల గ్రామ సర్పంచ్ సిద్ధమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి, ఉప సర్పంచ్ బొమ్మన శ్రీనివాసులురెడ్డి, సాఫ్ట్వేర్ ఇంజినీర్ దుగ్గిరెడ్డి జీవన్ రెడ్డి, 8 మంది వార్డు సభ్యులు, వీరితో పాటు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు టీడీపీపై విశ్వాసం ప్రకటిస్తూ పార్టీలో చేరడం విశేషం. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దద్దాల సమక్షంలో టీడీపీని వీడి వైఎస్సార్సీపీలో చేరిన 20 కుటుంబాలు.






**పామూరు, ఇన్నర్ వ్యూ జనవరి 28**

కనిగిరి మండలం లింగారెడ్డిపల్లి, చిన్న అలపాడు, కొత్తపల్లి గ్రామాలకు చెందిన 20 కుటుంబాలు నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు సంగటి మహేంద్ర రెడ్డి, చందా నర్సారెడ్డి, మండాది కృష్ణారెడ్డి, కొండా శ్రీనివాసులు, చిలంకూరు కొండల్ రెడ్డి, శీలం శివారెడ్డి ల ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి సమక్షంలో కలిసి కనిగిరి స్థానిక వైసిపి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ వైసీపీ లో చేరారు. దద్దాల నారాయణ యాదవ్ వారికి పార్టీ కండువాలు కప్పి వైఎస్ఆర్సిపి లో ఆహ్వానించారు. కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటామని దద్దాల భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలు, హామీల అమలులో నిర్లక్ష్యమే దీనికి కారణమని వాళ్లు అన్నారు. పార్టీ లో చేరిన వారు శెట్టిపల్లి బాలకొండయ్య,శెట్టిపల్లి కొండయ్య,సంగటి వెంకటేశ్వర్లు, రేణిమడుగు నరసింహులు, పల్ల శ్రీనివాసులు, చింతం మాలకొండయ్య, నగరికంటి చెన్నయ్య, పాపా కొండయ్య, సంగటి వెంకటేశ్వర్లు, సంగటి బాబు, సంగటి కొండారెడ్డి, కుప్పనగిరి లక్ష్మిరెడ్డి పలువురు వైసిపి పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

# ఎస్పీ హర్షవర్ధన్ రాజును కలిసిన వెంకటరామరాజు

**సి ఎస్ పురం, ఇన్నర్ వ్యూ జనవరి 28**

ప్రకాశం జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ వి హర్షవర్ధన్ రాజును ఒంగోలులోని ఎస్పీ కార్యాలయంలో బుధవారం మాజీ సర్పంచి భైరవకోన దేవస్థానం మాజీ చైర్మన్ గుంటీ మడుగు వెంకట రామరాజు మర్యాదపూర్వం కలిశారు ఈ సందర్భంగా ఎస్పీ హర్షవర్ధన్ రాజుతో వెంకట్రామరాజు మాట్లాడుతూ వచ్చే నెలలో మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పర్యాట కేంద్రమైన భైరవకోనను కుటుంబ సమేతంగాసందర్శించాలని కోరారు ఈ సందర్భంగా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ తప్పకుండా బైరవకోన వచ్చి త్రిముఖ దుర్గాంబ ను దర్శించుకుంటానని అన్నారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంగిశెట్టి పీరయ్య నాయుడు అంబవరం టిడిపి బూత్ ఇంచార్జి రుద్రరాజు రాజేంద్ర రాజు తదితరులు ఉన్నారు.



# గీతం యాజమాన్యం కబ్జాచేసిన భూముల క్రమబద్దీకరణను అడ్డుకోండి

జివిఎంసి మేయర్, ప్రతిపక్ష పార్టీల ఫ్లోరైడర్లకు సిపిఎం విజ్ఞప్తి





**విశాఖపట్నం, ఇన్నర్ వ్యూ జనవరి 28**

గీతం యూనివర్శిటీ యాజమాన్యం, విశాఖ ఎంపి శ్రీభరత్ కబ్జాచేసిన 54.79 ఎకరాల భూమిని జివిఎంసి కౌన్సిల్ ద్వారా క్రమబద్ధీకరించడం కోసం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని జివిఎంసి మేయర్ పీలా శ్రీనివాసరావును, వైసిపి ఫ్లోర్లర్ బాణాల శ్రీనివాస్ ను, ఇతర పార్టీల ఫ్లోర్ లీడర్లను సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేసింది. బుధవారం జీవిఎంసి ప్రధాన కార్యాలయంలో సిపిఎం 78వవార్డు కార్పొరేటర్ డా.బి.గంగారావు నాయకత్వంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, వి. కృష్ణారావు, ఇతర నాయకులతో కలిసి మేయర్, ప్రతిపక్షపార్టీల ఫ్లోర్ లీడర్లుకు వినతిపత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ విశాఖపట్నం ఎంపి శ్రీభరత్ ఒక ప్రజాప్రతినిధిగా ప్రజల ఆస్తులను రక్షించాల్సిందిపోయి అధికారాన్ని అడ్డం పెట్టుకొని కాజేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. దీనికి జివిఎంసి కౌన్సిల్ సమావేశంలో ప్రత్యేకంగా 15వ ఎజెండాగా పెట్టి క్రమబద్ధీకరణకోసం ఆమోదం పొందే విధంగా టిడిపి కూటమి ప్రభుత్వం పన్నాగాలు పన్నడాన్ని విమర్శించారు. 4వేల కోట్ల రూపాయలు పైగా విలువ చేసిన భూములను కబ్జాచేసిన శ్రీభరత్ నుండి స్వాధీనం చేసుకోకుండా ప్రత్యేక ఎజెండాలు పెట్టడం మేయర్కు తగదన్నారు. మేయర్ను కలిసినప్పుడు దీనిని అడ్డుకోవాలని చెప్పితే ఇది మున్సిపల్ కార్పొరేషన్ భూములు కావని, వైసిపి హయాంలో భూములు కబ్జాచేసినా ఏమీ అడగలేదని అనడం విడ్డూరంగా ఉందన్నారు. గత ప్రభుత్వం తప్పులు చేసింది కనుకనే టిడిపి కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని గంగారావు జవాబు ఇచ్చారు. ప్రభుత్వ భూములు కబ్జాచేస్తే క్రమబద్ధీకరణ చేస్తారా అని ప్రశ్నించారు. 30న జరిగే కౌన్సిల్ సమావేశంలో సిపిఎం గీతం కబ్జాచేసిన భూములపై నిలదీస్తామని, మీరు కూడా ఈ భూములను క్రమబద్ధీకరించకుండా అడ్డుకోవాలని కోరారు. లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుంది అని తెలిపారు.

# పెద్దిపాలెం ఆలయానికి 10,101 విరాళం

**ఆనందపురం, ఇన్నర్ వ్యూ జనవరి 28**

ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామానికి చెందిన శ్రీ శ్రీ శ్రీ పైడితల్లమ్మ అమ్మవారు గ్రామదేవత పూజారులు అప్పల సూర్యనారాయణ- నరసమ్మ దంపతులు తమ కూతుర్లు, అల్లుళ్లు, కుమారులు, మనవరాలు, మనవడ్లులతో కలిసి పెద్దిపాలెం శ్రీ మహా గణపతి కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఖర్చులు, నిర్వహణ నిమిత్తం రూ.10,101 విరాళాన్ని ఆలయ పూజారి సంతోష్ శర్మకు అందజేశారు. భక్తి శ్రద్ధలతో ఆలయాన్ని దర్శించుకుని సేవాభావంతో విరాళం అందజేయడం అభినందనీయమని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో



పెద్దిపాలెం గుడిలోవ నీటిపారుదల సంఘం వైస్ చైర్మన్ ముదిలి చిన్నయ్య పాత్రుడు పాల్గొన్నారు.

# అవంతిలో రోడ్డు భద్రతా నిర్వహణపై అవగాహన



**తగరపువలస, ఇన్నర్ వ్యూ జనవరి 28**

తగరపువలస జాతీయ సేవా పథకం(ఎన్.ఎస్.ఎస్ ) ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం రోడ్డు భద్రతా నిర్వహణపై అవగాహన కార్యక్రమము తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించినారు. ఈ కార్యక్రమములో మోటార్ వాహనాల శాఖకు చెందిన అధికారులు డా. మాధవి .మోటార్ వాహనాల పరిశీలకులు, సత్యనారాయణ .సహాయ మోటార్ వాహనాల పరిశీలకులు, గోవిందరావు వాహనాల పరిశీలకులు విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలు. ట్రాఫిక్ నియమాలు. చట్టాలు బాధ్యతాయుత వాహన వినియోగం, ప్రమాదాల నివారణ చర్యలు సమాజంలో యువత పాత్రపై వివరించారు. వాస్తవ సంఘటనలను ఉదాహరణలతో పాటు ప్రయోగాత్మక సూచనలు అందించి విద్యార్థుల్లో అవగాహన పెంచారు. రోడ్డు భద్రతకు సంబంధించిన నిబంధనలను పాటిస్తూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని విద్యార్థులను ప్రోత్సహించినారు. ఈ కార్యక్రమాన్ని అవంతి కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ ఆధ్వర్యంలోకార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. రోడ్డు భద్రతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించినందుకు మోటార్ వాహనాల శాఖ అధికారులను ప్రిన్సిపాల్ డాక్టర్ బి. మురళీకృష్ణ .డైరెక్టర్ డా. చంద్రశేఖర్ . యూనిట్ అధికారి డా. షరీఫ్ అభినందనలు తెలియజేశారు.

# ప్రజా సంక్షేమ బావుటా పత్రికలో ప్రచురించిన వార్తకు స్పందించిన అధికారులు..





**కైలాసపురం, ఇన్నర్ వ్యూ జనవరి 28**

కైలాసపురం,రోడ్ 46వ వార్డులో వార్డు కార్పొరేటర్ మరియు డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్ పర్యవేక్షణలో గుంతలుగా ఉన్న రోడ్లన్నీ పునర్నిర్మాణం పనులు ప్రారంభించారు, దీనితో వార్డు ప్రజలంతా హర్ష భావం వ్యక్తం చేశారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ మీకు ఎలాంటి సమస్య వచ్చినా నేను ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటాను ఏ సమస్య వచ్చినా సకాలంలో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఆనందపురం మండలంలో అభివృద్ధి సమస్యలపై సమీక్ష

**ఆనందపురం, ఇన్నర్ వ్యూ జనవరి 28**

భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. భీమిలి నియోజకవర్గ శాసనసభ్యుడు గంటా శ్రీనివాసరావు, యువ నాయకుడు గంటా రవితేజ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఆనందపురం మండలంలో ఉన్న 26 పంచాయతీల్లో భాగంగా తొలి దశలో ఐదు పంచాయతీలను ఎంపిక చేసి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించారు. వెల్లంకి, వేములవలస, పెద్దిపాలెం, గంభీరం, మామిడిలోవ పంచాయతీల్లో రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ వంటి సమస్యలను గుర్తించారు. ఈ కార్యక్రమాన్ని ఆనందపురం తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మీసాల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయా పంచాయతీల్లోని సమస్యలను సేకరించి, వాటిని శాసనసభ్యుడి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో వెల్లంకి, వేములవలస,



పెద్దిపాలెం, గంభీరం, మామిడిలోవ పంచాయతీలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడతామని నాయకులు తెలిపారు.

# పరిశీలించిన ముఖ్య నేతలు

– ఎంపీ చిన్ని, ఎమ్మెల్యే వసంత, జనసేన నేత గాంధీ, బిజెపి నేత బాల







**కొండపల్లి, జనవరి 28, ఇన్నర్ వ్యూ ప్రతినిధి (ఎంబికె):**

ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజకవర్గం, కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోగల,కొండపల్లి ఖీల్లా, మూలపాడు సీతాకోక చిలుక పార్కు ,పవిత్ర సంగమం అభివృద్ధి గురించి,విజయవాడ పార్లమెంటు నెంబర్ (ఎంపీ) కేశినేని చిన్ని అలియాస్ శివనాథ్ , ఏమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గం ఇంచార్జ్ అక్కల రామ మోహన్ రావు (గాంధీ), నూతులపాటి బాల,ఫారెస్ట్, టూరిజం,ఆర్కలాజీ డిపార్ట్మెంట్ అధికారులు మరియు ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పర్యటించి, పరిశీలించారు.

# కంచికచర్ల మండలం గ్రామ రైతులు తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



**కంచికచర్ల, జనవరి 28,ఇన్నర్ వ్యూ ప్రతినిధి (ఎంబికె) :**

కంచికచర్ల మండలం గ్రామ రైతులు తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు.తమ పంట పొలాలను అవుటర్ రింగ్ రోడ్డుకి ఇవ్వబోమని,వెంటనే ఓఆర్ఆర్ నోటిఫికేషన్ ను రద్దు చేయాలని ధర్నా చేశారు.బలవంతంగా భూసేకరణ చేయవద్దని 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలని నినాదాలు చేశారు.అనంతరం రెవెన్యూ అధికారులకు కి వినతి పత్రం అందించారు.ఓఆర్ఆర్ కి భూములు కోల్పోయిన రైతులు మాట్లాడుతూ.. తమ పొలాల్లో ఏడాదికి రెండు నుండి మూడు పంటలు పండుతున్నాయని ఔటర్ రింగ్ రోడ్డుకి తమ విలువైన భూములు ఇవ్వమని తెలిపారు. ముందుగా 70 మీటర్లు తీసుకుంటామని తెలిపిన అధికారులు నేడు 250 మీటర్ల స్థలం తీసుకుంటున్నామని తెలపడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాగే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు 60 రోజులు గడువు ఇవ్వాల్సి ఉండగా కేవలం 21 రోజులు మాత్రమే గడువిస్తున్నారని తెలిపారు రైతులు, రైతు సంఘ నాయకులు.

# అమరావతి ఓ ఆర్ ఆర్ కు ఎన్టీఆర్ జిల్లాలో 1,416 హెక్టర్ల భూసేకరణ కు నోటిఫికేషన్ జారీ

**కంచికచర్ల, జనవరి 28, ఇన్నర్ వ్యూ ప్రతినిధి (ఎంబికె)**

అమరావతి ఓఆర్ఆర్ కు ఎన్టీఆర్ జిల్లాల్లో1,416 హెక్టర్ల భూసేకరణ నోటిఫికేషన్ జారీ.అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు ఓ ఆర్ ఆర్ కోసం ఎన్టీఆర్ జిల్లాలోని కంచికచర్ల,వీరులపాడు జి. కొండూరు,మైలవరం మండలాల్లోని 18 గ్రామాల్లో 1,416.31 హెక్టార్ల భూమిని సేకరించనున్నారు.ఈ మేరకు కేంద్ర రహదారి రవాణా శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది.భూమిని సేకరించే గ్రామాలు ఇవే.కంచికచర్ల మండలం లో కంచికచర్ల గ్రామం, పేరకలపాడు గ్రామం, మున్నలూరు గ్రామం, మొగులూరు గ్రామం, కునికనపాడు గ్రామం, వీరులపాడు మండలం లో, పొన్నవరం గ్రామం,జగన్నాధపురం గ్రామం, జుజ్జూరు గ్రామం గ్రామం, చెన్నారావు పాలెం గ్రామం,తిమ్మాపురం గ్రామం,గూడెం మాధవరం గ్రామం, జి కొండూరు మండలంలో, కుంటముక్కల గ్రామం,దుగ్గిరాలపాడు గ్రామం, పేట్రంపాడు గ్రామం,చిన్న నందిగామ గ్రామం, కోడూరుగ్రామం, మైలవరం మండలం లో, మైలవరంగ్రామం, పొందుగుల గ్రామం.



రుహానీ శర్మ అప్రయత్నమైన దయ

# టాప్ టెక్నీషియన్లు హీరోగానూ సక్సెస్ అయ్యేనా?



టెక్నీషియన్లు మ్యాకప్ వేసుకుని నటులుగా తెరంగేట్రం చేయడం కొత్తేం కాదు. చాలా కాలంగా కొనసాగుతున్నదే. తాజాగా మరికొంత మంది టెక్నీషియన్లు హీరోలగా ఎంట్రీ ఇస్తున్నారు. ఓసారి ఆ వివరాల్లోకి వెళ్తే సంగీత ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ ను సంపాదించుకున్నరాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ -ఎల్లమ్మ-తో హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఎప్పటి నుంచో మనసులో నటించాలి అనే కోరిక ఉన్నా ఇంత కాలం పెదవి దాటి రాలేదు. -ఎల్లమ్మ-కు హీరో సెట్ అవ్వకపోవడంతో? అందుకోసం తానే హీరోగా మారుతున్నాడు. ఈ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ హీరో కం మ్యూజిక్ డైరెక్టర్ గా పని చేస్తున్నాడు. ఇందులో డప్పు కళాకారుడిగా కనిపించనున్నాడు. అలాగే పాన్ ఇండియా డైరెక్టర్ లోకేష్ కసగరాజ్ కూడా నటుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు. -డీసీ- సినిమాతో హీరోగా తెరంగేట్రం చేస్తున్నాడు. సినిమాలో ఆయనకు జోడీగా వామిగా గబ్బి నటిస్తోంది. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తోన్న చిత్రమిది. ఈ సినిమా తర్వాత లోకేష్ నటుడిగా కొన సాగుతుడా? లేదా? అన్నది చూడాలి. అలాగే మాలీవుడ్ డైరెక్టర్ అభిషన్ జీవింత్ -విత్ లవ్- తో హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఇదొక రొమాంటిక్ లవ్ స్టోరీ. ఇందులో అనస్వర రాజన్ హీరోయిన్ గా నటిస్తోంది. మదన్ ధర్శకత్వం వహిస్తున్నాడు.వచ్చే నెలలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే టాలీవుడ్ కోరియోగ్రాఫర్ యష్ ని హీరోగా పరిచయం చేసే బాద్యత స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు తీసుకున్నారు. యశ్ హీరోగా -ఆకాశం దాటి వస్తావా- అనే చిత్రాన్ని రాజుగారు ప్రారంభించి చాలా కాలమవుతోంది. శశి కుమార్ ని డైరెక్టర్ గా ఎంచుకున్నారు. కానీ ఈ సినిమా ఏ దశలో ఉందో? తెలియదు. ప్రకటించి చాలా కాలమవుతుంది. రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలైంది. కానీ షూటింగ్ పూర్తయిందా? అసలు ఈ సినిమా ఉందా? రద్దయిందా? అన్నది కూడా క్లారిటీ లేదు.అలాగే ఫైట్ మాస్టర్ ఫీటర్ హెయిన్స్ హీరోగా ఓ సినిమా చేస్తున్నట్లు ప్రకటన వచ్చింది. కానీ ఆ సినిమా ప్రారంభమైందా? లేదా? అన్నది తెలియదు. ఈ చిత్రానికి వెట్రీ మారన్ డైరెక్టర్ గా ఫిక్స్ అయ్యారు. ప్రభుదేవా కూడా తొలుత కొరియోగ్రాఫర్ గానే పని చేసాడు. ఆ తర్వాతే నటుడిగా, దర్శకుడిగా తెరంగేట్రం చేసి సక్సెస్ అయ్యాడు. రాఘవ లారెన్స్ కూడా కొరియోగ్రాఫర్ గానే ఎంట్రీ ఇచ్చి దర్శకుడిగా, హీరోగా సక్సెస్ అయిన సంగతి తెలిసిందే.



సన్‌లైట్ ఎల్లో చీరలో ఆకాంక్ష పూరి అప్రయత్నంగా సొగసును ప్రసరిస్తుంది

## వరల్డ్ కప్ ముందు క్రేజీ సిరీస్: ఆస్ట్రేలియాతో పాకిస్థాన్ టీ20 సిరీస్.. లైవ్ స్ట్రీమింగ్, స్క్వాడ్, టైమింగ్ వివరాలు!



వరల్డ్ కప్ ముందు మరో క్రేజీ సిరీస్ క్రికెట్ ఫ్యాన్స్ ను అలరించడానికి సిద్ధంగా ఉంది. పాకిస్థాన్, ఆస్ట్రేలియా జట్లు మూడు మ్యాచ్ ల టీ20 సిరీస్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఇందులో భాగంగా తొలి మ్యాచ్ గురువారం (జనవరి 29) జరగనుంది. ఈ మ్యాచ్ కు లాహోర్‌లోని గడాఫీ స్టేడియం ఆతిధ్యమివ్వనుంది. ఆస్ట్రేలియా జట్టును మిచెల్ మార్ష్ లీడ్ చేయనున్నాడు. మరోవైపు పాకిస్థాన్ జట్టుకు సల్మాన్ అలీ అఘా నడిపించనున్నాడు. సొంతగడ్డపై ఆస్ట్రేలియాను ఓడించాలని పాకిస్థాన్ గట్టి పట్టుదలగా ఉంది. మరోవైపు వరల్డ్ కప్ ముందు ఉపఖండపు పరిస్థితులు అర్ధం చేసుకొని వరల్డ్ కప్ కు బరిలోకి దిగాలని కంగారూల జట్టు భావిస్తుంది.

ఓ వైపు ఇండియా, న్యూజిలాండ్ జట్లు విశాఖపట్నం వేదికగా ఈ రోజు నాలుగో టీ20 ఆడుతుంటే మరోవైపు ఆస్ట్రేలియా, పాకిస్థాన్ జట్లు రేపు లాహోర్ లో తొలి టీ20 ఆడనున్నాయి. ఈ రెండు రోజులు ఫ్యాన్స్ కు డబుల్ కిక్ ఖాయంగా కనిపిస్తుంది. ఆస్ట్రేలియా జట్టులో కీలక స్టార్లు జోష్ హాజిల్‌వుడ్, పాట్ కమ్మిన్స్, గ్లెన్ మాక్స్‌వెల్, టిమ్ డేవిడ్ స్వల్ప గాయాల కారణంగా సిరీస్ కు అందుబాటులో ఉండడం లేదు. ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్, కామెరాన్ గ్రీన్, జోష్ ఇంగ్లిస్, మార్కస్ స్టోయినిస్, కూపర్ కొన్నోలీ, మిచ్ ఓవెన్ రూపంలో ఆస్ట్రేలియా బ్యాటింగ్ పటిష్టంగా కనిపిస్తుంది.

**పాక్ జట్టులో బాబర్, అఫ్రిది:**

ఇటీవలే జరిగిన బిగ్ బాష్ లీగ్ లో రాణించకపోయినా పాకిస్థాన్ టీ20 జట్టులో బాబర్ అజామ్ కు చోటు కల్పించారు. బిగ్ బాష్ లీగ్ లో బాబర్ 11 మ్యాచ్‌ల్లో 103.06 స్ట్రైక్ రేట్‌తో కేవలం 202 పరుగులు మాత్రమే చేశాడు. వరల్డ్ కప్ ముందు టోర్నీ కావడంతో బాబర్ అనుభవాన్ని పాక్ క్రికెట్ బోర్డు వినియోగించుకోవాలని చూస్తున్నట్టు అర్ధమవుతోంది. బాబర్ తో పాటు స్టార్ ఫాస్ట్ బౌలర్ షాహీన్ అఫ్రిది కూడా ఎంపికయ్యాడు. కొంతకాలంగా పాకిస్థాన్ టీ20 జట్టుకు దూరంగా ఉన్న అఫ్రిది జట్టులో చేరాడు. స్టార్ ప్లేయర్స్ మహ్మద్ రిజ్వాన్, హరిస్ రౌఫ్ వంటి సీనియర్ ఆటగాళ్లను పాకిస్థాన్ జట్టు నుండి తొలగించింది.

**ఆస్ట్రేలియాతో తలపడే పాకిస్తాన్ 16 మంది సభ్యుల జట్టు:**

సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, బాబర్ ఆజం, ఫహీమ్ అష్రఫ్ , ఫఖర్ జమాన్,

ఖవాజా మహ్మద్ నఫాయ్ (వికెట్ కీపర్), మహ్మద్ నవాజ్, మహ్మద్ సల్మాన్ మీర్జా, మహ్మద్ వసీం జూనియర్, నసీమ్ షా, సాహిబ్జాదా ఫర్హాన్, సైమ్ అయూబ్, షహీన్ షా అఫ్రిది, షాదాబ్ ఖాన్, ఉస్మాన్ ఖాన్, ఉస్మాన్ తారిఖ్

**ఆస్ట్రేలియా జట్టు:**

మిచెల్ మార్ష్ (కెప్టెన్), సీన్ అబాట్, జేవియర్ బార్ట్‌లెట్, మహ్లి బియర్డ్‌మాన్, కూపర్ కొన్నోలీ, బెన్ డ్వార్షుయిస్, జాక్ ఎడ్వర్డ్స్, కామెరాన్ గ్రీన్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమాన్, మిచ్ ఓవెన్, జోష్ ఫిలిప్, మాథ్యూ రెన్షా, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా

**లైవ్ స్ట్రీమింగ్. లైవ్ టెలికాస్టింగ్ ఎందులో చూడాలంటే..?**

భారత కాలమాన ప్రకారం ఆస్ట్రేలియా, పాకిస్థాన్ జట్ల మధ్య తొలి టీ20 రాత్రి 8:30 గంటలకు ప్రారంభమవుతుంది. సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానెల్‌లలో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది. ఆన్‌లైన్ స్ట్రీమింగ్ వెబ్ బ్రౌజర్‌లలోని సోనీ లివ్ యాప్ లో చూడొచ్చు.

## హై స్కోరింగ్ థ్రిల్లర్‌కు రంగం సిద్ధం.. నాలుగో టీ20కి పిచ్ రిపోర్ట్, వాతావరం ఎలా ఉందంటే..?



ఇండియా, న్యూజిలాండ్ జట్ల మధ్య మరికొన్ని గంటల్లో నాలుగో టీ20 జరగనుంది. బుధవారం (జనవరి 28) ఇరు జట్ల మధ్య విశాఖపట్నం ఈ మ్యాచ్ కు వేదిక కానుంది. ఇప్పటికే ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-0తో కైవసం చేసుకున్న సూర్యకుమార్ సేన బుధవారం (జనవరి 28) జరిగే నాలుగో టీ20లోనూ గెలిచి క్లీన్ స్వీప్ లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. మరోవైపు ఇప్పటికే సిరీస్ కోల్పోయిన కివీస్ నాలుగో టీ20లో ఇండియాకు షాక్ ఇచ్చి ఎలాగైనా బోణీ కొట్టాలని కసరత్తులు చేస్తుంది. ప్రస్తుతం 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ లో ఇండియా 3-0 ఆధిక్యంలో నిలిచింది. నాలుగో టీ20 బుధవారం (జనవరి 28) సాయంత్రం 7:00 గంటలకు ప్రారంభమవుతుంది. అభిషేక్ శర్మ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్ ధనాధన్ షాట్లతో ప్రత్యర్థి బౌలర్లను ముప్పుతిప్పలు పెడుతున్నారు. ముఖ్యంగా యంగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ 300 ప్లస్ స్ట్రైక్ రేట్‌తో రన్స్ రాబడుతుండటం విశేషం. 200 ప్లస్ టార్గెట్‌ను 15 ఓవర్లలో.. 150 పైచిలుకు లక్ష్యాన్ని పది ఓవర్లోనే ఛేజ్ చేయడం చూస్తుంటే, కివీస్ బౌలర్లకు ఈ మ్యాచ్‌లోనూ నిద్రలేకుండా చేసేలా కనిపిస్తోంది. నాలుగో టీ20లో ఇండియా రెండు మార్పులతో బరిలోకి దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యకు నాలుగో టీ 20లో రెస్ట్ ఇవ్వనున్నట్టు తెలుస్తుంది. పనిభారం కారణంగా ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా వైజాగ్ టీ20కు దూరం కానున్నాడు.

**వైజాగ్ వాతావరం రిపోర్ట్స్:**

అక్యూవెదర్ యాప్ ప్రకారం.. బుధవారం (జనవరి 28) ఉదయం ఉష్ణోగ్రత 26 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉంది. మధ్యాహ్నం తర్వాత ఉష్ణోగ్రత కొద్దిగా 27 డిగ్రీలకు పెరిగి సాయంత్రం 21 డిగ్రీలకు పడిపోతుంది. ఎలాంటి వర్ష సూచనలు మ్యాచ్ కు ఉండవు. నైట్ ఎక్కువగా మంచు పడేఅవకాశాలు ఉన్నాయి.

**పిచ్ రిపోర్ట్ ఎలా ఉందంటే..?**

పిచ్ విషయానికి వస్తే వైజాగ్ టీ20కు పరుగుల వరద ఖయాంగా కనిపిస్తుంది. సాధారణంగా ఇక్కడ వికెట్ బ్యాటర్లకు అనుకూలంగా ఉంటుంది. దీంతో ఈ మ్యాచ్ లో హై స్కోరింగ్ అని ఫ్యాన్స్ ఫిక్సయిపోయారు. మొదటి బ్యాటింగ్ సమయంలో పిచ్ కొంచెం నెమ్మదిగా ఉండి స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుంది. రెండో ఇన్నింగ్స్ సమయంలో మంచు ప్రభావం ఎక్కువగా ఉంటుంది. దీంతో టాస్ గెలిచిన జట్టు మొదట బౌలింగ్ తీసుకునే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

## ఐసీసీ ర్యాంకింగ్స్... టాప్ 10లోకి సూర్యకుమార్ యాదవ్, నెంబర్ 1 స్థానంలోనే అభిషేక్

- **న్యూజిలాండ్ సిరీస్‌లో అదరగొడుతున్న సూర్యకుమార్, అభిషేక్ శర్మ**
- **929 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానాన్ని పదిలం చేసుకున్న అభిషేక్**
- **ర్యాంకింగ్స్‌లో బుమ్రా, హార్దిక్ పాండ్య, శివమ్ దుబేలకు చోటు**



ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో భారత క్రికెట్ జట్టు సారథి సూర్యకుమార్ యాదవ్ టాప్ టెన్ బ్యాట్స్‌మెన్ జాబితాలో తిరిగి చోటు దక్కించుకున్నాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో అదరగొడుతున్న సూర్యకుమార్ ఐదు స్థానాలు ఎగబాకి 717 రేటింగ్ పాయింట్లతో ఏడో స్థానానికి ఎగబాకాడు. పొట్టి క్రికెట్‌లో పరుగులు సాధించడానికి ఇబ్బంది పడుతున్న సూర్యకుమార్, ఫామ్‌లోకి వచ్చాడు. న్యూజిలాండ్‌తో జరిగిన రెండవ టీ20లో 82, మూడో టీ20లో 57 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. భారత ఓపెనర్ అభిషేక్ శర్మ కూడా మూడో టీ20లో 68 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 14 బంతుల్లోనే అర్ధ సెంచరీ చేశాడు. నాగపూర్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 35 బంతుల్లో 84 పరుగులు చేశాడు. తాజా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో 929 రేటింగ్ పాయింట్లతో తన అగ్రస్థానాన్ని పదిలం చేసుకున్నాడు.

భారత బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా నాలుగు స్థానాలు ఎగబాకి 13వ ర్యాంకులో నిలిచాడు. మూడో టీ20లో మూడు వికెట్లు తీసి రాణించాడు. ఆల్ రౌండర్ల విభాగంలో హార్దిక్ పాండ్య ఒక స్థానం ఎగబాకి మూడో ర్యాంకుకు, శివమ్ దుబే ఐదు స్థానాలు ఎగబాకి పదకొండవ ర్యాంకుకు చేరుకున్నారు. అక్షర్ పటేల్ 3 స్థానాలు పడిపోయి 13వ ర్యాంకులో ఉన్నాడు.

Printed, Published and Owned by Mulakalapalli Raju, Published at: Plot No: 78, E. Bonangi Village, Paravada Post & mandal Anakaplli Dist-531021, Andhrapradesh.. Printing at : Sri Sai Ganga Printers and Publications, Flat No: 504, Bharat Towers, 5Th lane, Dwaraka Nagar, Visalhapatnam -530016, Andhrapradesh. RNI : APTEL: 16373
Editor : Mulakalapalli Raju e-mail: rajumds777@gmail.com, Moble:7997947777